బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ మంగళవారం, 10 నవంబర్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8

రైలు పట్టాలపై తల్లీకూతుళ్లు.. రెప్పపాటులో రక్షించిన పోలీసులు



వివరాలు 3లో..

జూద ముఠా గుట్టురట్టు



వివరాలు 4లో..

పంటల మార్పిడిపై రైతులు దృష్టి పెట్టాలి

- నీటి లభ్యతను బట్టి సాగు చేయాలి.. పశుసంపదను పెంచుకోవాలి
- మెదక్ జిల్లా తాగునీటి అవసరాలకు సింగూరు జలాల వినియోగానికి ప్రాధాన్యత
- రాంచంద్రాపూర్‌లో సమగ్ర పశుసంవర్ధక శిబిరంలో మంత్రి వివేక్ వెంకటస్వామి

వివరాలు 2లో..

రేవంత్ వైఫల్యంతోనే కరువు



- తెలివితక్కువ తనంతో ప్రజలకు కష్టాలు
- ప్రింటింగ్‌ప్రెస్ కిరాయి ఎగ్గొట్టిన చరిత్ర నీది
- ముఖ్యమంత్రిపై మాజీ మంత్రి ఎర్రబెల్లి ఫైర్

వివరాలు 2లో..

తెలంగాణ ఖజానాకు కాసుల వర్షం



- ఒక్క నెలలోనే రూ.7,735 కోట్ల ఆదాయం!
- వాణిజ్య పన్నుల శాఖ వసూళ్లలో సరికొత్త రికార్డు
- గత ఏడాదితో పోలిస్తే 22.16 శాతం వృద్ధి
- ఏడు నెలల్లో రూ.52,110 కోట్ల ఆదాయం

వివరాలు 2లో..

హైదరాబాద్‌లో స్నాష్ బీఐ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభం



- ఏఐ, డేటా ఇంటెలిజెన్స్, బిజినెస్ అనలిటిక్స్ రంగాల్లో కార్యకలాపాలు
- 275 మందికి ఉద్యోగ అవకాశాలు.. 5-7 ఏళ్లలో 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి
- కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

వివరాలు 4లో..

దీపావళి ఎఫెక్ట్..
ఢిల్లీని కమ్మేసిన కాలుష్యం

న్యూఢిల్లీ, నవంబర్ 09 : దీపావళి ఫెస్టివల్ తర్వాత దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం కమ్మేసింది. ఆదివారం రాత్రి ప్రజలు భారీగా పటాకులు కాల్చడంతో గాలి నాణ్యత మరింత దిగజారింది. రాత్రి 7 గంటలకు ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ)371కి చేరింది. దీంతో గాలి నాణ్యత 'వెరీ పూర్' కేటగిరీలో నమోద యినట్లు పలు నివేదికలు వెల్లడిం చాయి. నగరంలోని మొత్తం 59 కాలుష్య పర్యవేక్షణ కేంద్రాల్లో 19 చోట్ల ఏక్యూఐ 'సీవియర్' స్థాయికి చేరింది. మరో ఏడు కేంద్రాల్లో 'పూర్', మిగిలిన 33 కేంద్రాల్లో 'వెరీ పూర్' స్థాయిలో నమోదైంది. జహంగీర్ పురిలో అత్యధికంగా 460 ఏక్యూఐ నమో దైంది. ఆదివారం ఢిల్లీ సగటు ఏక్యూఐ 376గా నమోదైంది.కాగా, నగరంలో శీతాకా లంలో కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఢిల్లీ ప్రభుత్వం నవంబర్ 6 నుంచి ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) మూడో దశను అమల్లోకి తెచ్చింది. ఏక్యూఐ 401-500 మధ్య నమోదైనప్పుడు ఈ దశను అమలు చేస్తారు. ఇందులో భాగంగా నిర్మాణ, కూల్చివేత పనులపై నిషేధం విధించారు. బీఎస్-3 పెట్రోల్, బీఎస్-4 డీజిల్ నాలుగు చక్రాల వాహనాల రాకపోకలపైనా ఆంక్షలు విధించారు. ప్రజలు నిబంధనలు పాటించి వాయి కాలుష్యం తగ్గించాలని అధికారులు సూచించారు.



కూకట్‌పల్లిలో భారీ అగ్నిప్రమాదం

- జి ఆర్ బి నెయ్యి గోదాములో మంటలు వ్యాపించడంతో భారీగా ఎగసి పడిన మంటలు
- మూడు కంపెనీలు అగ్నికి ఆహుతి
- నాలుగు టాటా ఏస్ వాహనాలు పూర్తిగా దగ్ధం
- ఒకరికి స్వల్ప గాయాలు

హైదరాబాద్, నవంబర్ 09: కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాపా రాయుడునగర్‌లో సోమవారం ఉదయం 3.40 గంటల సమయంలో, భారీ అగ్ని ప్రమాదం సంభవించింది, పాపారాయుడు నగర్‌లోని . పేపర్ ప్లేట్స్, టీ కప్పుల తయా రీ కంపెనీలో ప్రమాద వశాత్తు చెలరేగిన మంటలు.పక్కనే ఉన్న జిఆర్‌బి నెయ్యి, హల్ది రామ్స్ గోడౌన్లలోనూ వ్యాపించాయి, నెయ్యి గోదాములో మంటలు వ్యాపించడంతో భారీగా ఎగిసిపడిన మం టలతో ,స్థానికులు భయాందోళనకు గురయ్యారు, స్థానికులు అగ్నిమాపక శాఖ కు

మిగతా 3లో..



డాలర్‌పై రూపాయి జోరు!

- ఒక్కరోజే 25 పైసలు బలోపేతం.. 93.68 స్థాయికి చేరిక

ముంబై, నవంబర్ 9: అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి బలపడింది. సోమవారం ఉదయం ట్రేడింగ్‌లో 25 పైసలు లాభపడి 93.68 స్థాయికి చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గడం, విదేశీ పెట్టుబడులు పెరగడం రూపాయికి ఊతమిచ్చాయి.గత వారం కూడా రూపాయి దాదాపు ఒక శాతం వృద్ధి సాధించింది. విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు సుమారు 1.5 బిలియన్ డాలర్ల మేర రావడం, డాలర్ బలహీనపడటం సానుకూల ప్రభావం చూపాయి. రానున్న రోజుల్లో చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలు రూపాయి కదలికలను ప్రభావితం చేయనున్నాయి.



జనవరి 25 నుంచి జనగణన..

- జనవరి 10 నుంచి స్వీయ గణనకు అవకాశం

హైదరాబాద్, నవంబర్ 09: దేశవ్యాప్తంగా 2027 జనాభా గణన (సెన్సస్) నిర్వహ ణకు కేంద్ర ప్రభుత్వం తేదీలను ఖరారు చేసింది. 2027 జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు జనాభా లెక్కల సేకరణ చేపట్టనున్నట్టు ప్రకటించింది. జనవరి 10 నుంచి 24 వరకు ప్రజలకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) చేసుకొనే అవకాశం కల్పించింది. జనాభా గణన పూర్తయిన అనంతరం మార్చి 1 నుంచి 5 వరకు పునఃపరిశీలన ప్రక్రియ చేపట్టనున్నారు.ఈ మేరకు కేంద్ర హోంశాఖ పరిధిలోని భారత రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్ జారీచేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ రాష్ట్ర గెజిట్‌లో పునఃప్రచురించాలని రాష్ట్ర ప్రభు త్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సాధారణ పరిపాలనాశాఖ నవంబర్ 10న తెలంగాణ అసాధారణ గెజిట్‌లో నోటిఫికే షన్ ప్రచురించాలని ఆదేశించింది. జనాభా గణనలో భాగంగా ఇంటింటి సర్వే ప్రారం భానికి ముందే 2027 జనవరి 10 నుంచి 24 వరకు ప్రజలు తమ వివరాలను స్వ యంగా నమోదు

మిగతా 3లో..



ఇది తుగ్లక్ ప్రభుత్వం..



- ప్రజలు లేకుండానే ప్రజాభిప్రాయ సేకరణ
- డీపీఆర్ లేకుండానే మూసీ ప్రాజెక్టు టెండర్లు
- నిలదీసిన బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మిగతా 3లో..

సైబర్ భద్రతపై రాజీపడొద్దు

- ఏఐ ఆధారిత దాడుల వేళ మరింత అప్రమత్తంగా ఉండాలి
- బ్యాంకులు, క్విక్ కామర్స్ సంస్థలకు హైదరాబాద్ సీపీ సజ్జనర్ హెచ్చరిక
- థర్డ్‌పార్టీ మాడ్యూళ్లు, ఏపీఐ సేవలకూ పటిష్ఠ రక్షణ తప్పనిసరి



ముప్పులనుఎదుర్కొనేందుకు ముందస్తు కా ర్యాచరణసిద్ధంచేసుకోవాలని స్పష్టం చేశారు.

హైదరాబాద్, నవంబర్ 9 : అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయో గించుకుంటూ అంతర్జాతీయ సైబర్ నేర ము ఠాలు దాడులకు పాల్పడుతున్న నేపథ్యంలో పౌరుల ఆర్థిక లావాదేవీలు, వ్యక్తిగత సమా చారాన్ని భద్రపరిచే సంస్థలు అత్యంత అప్ర మత్తంగా వ్యవహరించాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీ ఎస్ సూచించారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థ లు, క్విక్ కామర్స్ వేదికలు, మొబిలిటీ ప్లాట్ ఫారమ్‌లు తమ సైబర్ భద్రతా వ్యవస్థలను, నిపుణులైన సిబ్బందిని మరింత బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత దాడులు, విదేశీ హ్యాకర్ల నుంచి ఎదురవుతున్న కొత్త తరహా

థర్డ్‌పార్టీ వ్యవస్థలపైనా నిఘా అవసరం

చాలా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కం పెనీలు (ఎన్‌బీఎఫ్‌సీలు) వినియోగదారుల వ్యక్తిగత సమాచారం, చెల్లింపుల నిర్వహణ కోసం థర్డ్‌పార్టీ మాడ్యూళ్లు, ఏపీఐ సేవలపై ఆధారపడుతున్నాయని సీపీ తెలిపారు. ఇలాంటి సహాయక వ్యవస్థలను కూడా ప్రధా న అప్లికేషన్లతో సమానంగా పరిగణించి అ త్యున్నత భద్రతా ప్రమాణాలు అమలు చేయా లన్నారు.ఏఐ ఏజెంట్ల సహాయంతో సైబర్ నేరగాళ్లు ఆర్థిక సంస్థల నెట్‌వర్క్‌లలోని లోపాలను వేగంగా గుర్తిస్తున్నారని పేర్కొ న్నారు. అప్‌డేట్

మిగతా 3లో..

అగ్రి వీసీ వేధింపులపై ఆగ్రహం




- రోడ్డెక్కిన విద్యార్థులు, ప్రొఫెసర్లు
- ముఖ్యమంత్రి అండతోనే కేసును నీరుగారుస్తున్నారని ఆరోపణ
- లైంగిక వేధింపులను మీడియాకు వెల్లడించిన ప్రొఫెసర్ తేజశ్రీ
- జానయ్యపై చర్యలు తీసుకోవాలని ఆందోళనలు
- తననూ వేధించాడని మరో మహిళా ప్రొఫెసర్ కంటతడి
- 12న విచారణకు రావాలని వీసీకి మహిళా కమిషన్ ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 09: జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటీ ఎస్ఏయూ) వైస్ చాన్సలర్ అల్దాస్ జానయ్యపై అదే వర్సిటీకి చెందిన ఒక మహి ళా అసిస్టెంట్ ప్రొఫెసర్ చేసిన తీవ్రస్థాయి లైంగిక వేధింపుల ఆరోపణలు రాష్ట్రంలో పెనుదుమారం రేపుతున్నాయి. బాధ్యతా యుతమైన పదవిలో ఉన్న వీసీ తీరుపై రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ అకృత్యాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టిం దుకు వీసీ జానయ్యకు

మిగతా 3లో..

చిలకలగూడలో బాణసంచా దుకాణంలో భారీ అగ్నిప్రమాదం



హైదరాబాద్, నవంబర్ 09: చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని డీబీఆర్ షోరూం పక్కన ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో బాణసంచా పేలుళ్ల శబ్దాలతో పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు.ఈ ప్రమా దంలో దుకాణం పూర్తిగా దగ్ధమైంది. జనావాసాలు,

మిగతా 3లో..

11న తమ్మిడికుంట ప్రారంభం..

ఏర్పాట్లను పరిశీలించిన హైడ్రా కమిషనర్.



హైదరాబాద్, నవంబర్ 09: నవ తెలంగాణ మాదాపూర్ మాదాపూర్ శిల్పారామం ఎదురుగా హైడ్రా పునరుద్ధరించిన తమ్మిడికుంట చెరువును ఈ నెల 11న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేదిక, సీటింగ్, పార్కింగ్, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను సమీక్షించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్, డీసీపీ రితిరాజ్ తదితర అధికారులు పాల్గొని భద్రత, ట్రాఫిక్ ఏర్పాట్లపై చర్చించారు. చెరువు అభివృద్ధి పనులు, కల్పించిన సౌకర్యాలను విమోస్ టెక్నోక్రాట్స్ అధినేత యూనస్ పర్వేజ్ వివరించారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

దీపావళి బాణసంచా ప్రమాదాలు..



- 32 మందికి కంటి గాయాలు

హైదరాబాద్, నవంబర్ 9: నగరంలో బాణసంచా కారణంగా కంటి గాయాలపాలైన 32 మంది మెహదీపట్నంలోని సరోజినీ దేవి కంటి ఆసుపత్రిని ఆశ్రయించారు. మొత్తం 32 మందిలో ఆరుగురిని ఆసుపత్రిలో చేర్చి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మిగిలిన 26 మందికి మందులు ఇచ్చి, తదుపరి చికిత్స కోసం తిరిగి రావాలని సూచించారు. ఈ విషయాన్ని ఆసుపత్రి =మీ డాక్టర్ ఇబ్రహీం మీడియాకు తెలిపారు. ఆసుపత్రిలో చేరిన ఆరుగురిలో నలుగురు చిన్నారులు, ఇద్దరు పెద్దలు ఉన్నారు. వీరిలో ఒకరు బాణసంచా కారణంగా తన కుడి కంటిచూపును పూర్తిగా కోల్పోయారు. మిగిలిన బాధితులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.హైదరాబాద్, నవంబర్ 9: నగరంలో బాణసంచా కారణంగా కంటి గాయాలపాలైన 32 మంది మెహదీపట్నంలోని సరోజినీ దేవి కంటి ఆసుపత్రిని ఆశ్రయించారు. మొత్తం 32 మందిలో ఆరుగురిని ఆసుపత్రిలో చేర్చి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మిగిలిన 26 మందికి మందులు ఇచ్చి, తదుపరి చికిత్స కోసం తిరిగి రావాలని సూచించారు. ఈ విషయాన్ని ఆసుపత్రి =మీ డాక్టర్ ఇబ్రహీం మీడియాకు తెలిపారు. ఆసుపత్రిలో చేరిన ఆరుగురిలో నలుగురు చిన్నారులు, ఇద్దరు పెద్దలు ఉన్నారు. వీరిలో ఒకరు బాణసంచా కారణంగా తన కుడి కంటిచూపును పూర్తిగా కోల్పోయారు. మిగిలిన బాధితులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

సూర్యాపేటలో పండగపూట విషాదం..

- వ్యాన్ ఢీకొని ఇద్దరు యువకుల మృతి



సూర్యాపేట, నవంబర్ 9: జిల్లాలోని కోదాడ పరిధిలో ఓ ప్రమాదం చోటుచేసుకుంది. ఓ వ్యాన్.. బైక్‌ను ఢీకొనడంతో ఇద్దరు యువకులు మృతిచెందారు. వివరాల్లోకి వెళితే..పోలీసుల వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లాలోని కోదాడ పరిధిలో తుమ్మర గ్రామం వద్ద ఓ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు వ్యాన్.. అటుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్ర గాయాలపాలై.. అక్కడికక్కడే మృతి చెందారు. గమనించిన వాహనదారులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. కాగా.. బాధితులను అనంతగిరి మండలంలోని కొత్త గూడెం వాసులుగా గుర్తించారు. అనంతరం మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే నా లక్ష్యం

- సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 9: 'ఆడబిడ్డలతో నా పుట్టిన రోజును జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. మీ ఆశీర్వాదమే నా బలం. నాకు ఏ కోరికలు లేవు. గొప్ప పదవుల కోసం ఆశించట్లేదు. నా జీవిత లక్ష్యం ఒక్కటే.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం. అందుకు నా సర్వశక్తులు ధారపోస్తాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన పుట్టినరోజు సందర్భంగా మహిళా స్వయం సహాయక బృందాలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఆడబిడ్డల్ని ఉన్నత చదువులు చదివించండి. మీరు పడిన కష్టాలు మీ పిల్లలు పడొద్దు. మీ ఆడబిడ్డల్ని ఉన్నత చదువులు చదివిస్తామని నా పుట్టిన రోజున మాట ఇవ్వండి. ఆడబిడ్డల చేతిలో పెత్తనం ఉంటే ఇల్లు ప్రశాంతంగా ఉంటుంది. ఆడబిడ్డలు నేడు పెట్రోల్ బంకులు నడుపుతున్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోనూ భాగస్వాములుగా ఉన్నారు. మహిళా సంఘాలకు రూ.79వేల కోట్ల రుణాలిచ్చాం. మహిళా రుణాలకు రూ.1,900 కోట్ల వడ్డీ చెల్లించాం. ఇంటి పట్టా మహిళలకే ఇచ్చాం. మహాలక్ష్మి పథకానికి ఇప్పటిదాకా రూ.13వేల కోట్లు ఇచ్చాం. ఆటోవాళ్లతో కలిసి నాపై యుద్ధానికి వచ్చారు కానీ.. ఈ పథకం ద్వారా నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల బాట పట్టింది. ఉచిత బస్సు పథకాన్ని రద్దు చేసే ప్రసక్తే లేదు.ఏ సీఎం అయినా సన్న బియ్యం ఇచ్చారా? మా ప్రభుత్వం ఇచ్చింది. కేసీఆర్ పాలనలో ఒక్క మహిళకు కూడా మంత్రిపదవి ఇవ్వలేదు. మేమిచ్చాం. 34 నెలల్లో మహిళలకు 79 వేల కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు అందించాం. ఈరోజు 4.5 లక్షల కొత్త పెన్షన్లు మంజూరు చేస్తే.. అందులో ఒంటరి మహిళలు, వితంతు మహిళలకు 3.5 లక్షల పెన్షన్లు అందుతున్నాయి. సొంత చెల్లెలిని ఇంటి నుంచి బయటకు గెంటేసిన దుర్మార్గుడు కేటీఆర్. పదేళ్లు అధికారం ఇస్తే ఏం చేశారో.. ఏమిచ్చారో ఆయన్ను అడగండి. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే నేను సంతోషంగా ఉంటాను. మీ సంతోషమే నా సంతోషం. మీ ఆశీర్వాదం నాపై ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలి' అని రేవంత్ కోరారు.

పేదవారి ఆత్మగౌరవానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇళ్లు

- మంత్రి పొంగులేటి



ఖమ్మం జిల్లా, నవంబరు 9 :

పేదవారి ఆత్మ గౌరవానికి చిహ్నంగా తమ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. రూ.40 వేల కోట్లతో తాము ఇందిరమ్మ ఇళ్లను నిర్మించామని పేర్కొన్నారు. ఈరోజు (ఆదివారం) ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొరట్లగూడెంలో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో మంత్రి పాల్గొని, మాట్లాడారు. 2.21 లక్షల ఇళ్లను తాము పూర్తి చేశామని మంత్రి వెల్లడించారు. కేసీఆర్ హయాంలో మాదిరిగా మాటలు చెప్పకుండా ఇళ్లు ఇచ్చామని చెప్పుకొచ్చారు. 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' అనే కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎవరు గగ్గోలు పెట్టిన పేదవారికి సాయం చేసే విషయంలో తాము వెనక్కు తగ్గమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

ఖేలో ఇండియాలో తెలంగాణకు ఖో ఖో స్వర్ణమే లక్ష్యం

- క్రీడాకారులు పట్టుదలతో సాధన చేసి పతకాలు సాధించాలి
- మంత్రి వాకిటి శ్రీహరి





మక్తల్, నవంబర్ 9: ఖేలో ఇండియా క్రీడల్లో ఖో ఖో విభాగంలో తెలంగాణ జట్టు స్వర్ణ పతకం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు.మక్తల్ గ్రౌండ్‌లో ఖేలో ఇండియా క్రీడల ఎంపికల్లో భాగంగా ఖో ఖో క్రీడాకారులకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని సోమవారం మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు కల్పిస్తున్న వసతులు, శిక్షణ ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. క్రీడాకారులతో పాటు జిల్లా క్రీడా శాఖ అధికారి వెంకటేష్‌తో మాట్లాడి శిక్షణ, సాధన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మక్తల్‌లో ఖో ఖో క్రీడకు సంబంధించి మొత్తం మూడు ఎంపిక శిబిరాలు నిర్వహిస్తున్నామని, మొదటి శిబిరం 1వ తేదీన ప్రారం భమైందని తెలిపారు. ఈ శిబిరాల ద్వారా రాష్ట్రవ్యా ప్తంగా ప్రతిభ కనబరిచిన 15 మంది క్రీడాకారులను ఎం పిక చేయనున్నట్లు వెల్లడించారు.డిసెంబర్ 11 నుంచి ప్రా రంభం కానున్న ఖేలో ఇండియా క్రీడల్లో తెలంగాణ క్రీడాకా రులు అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఖో ఖో విభాగంలో స్వర్ణ పతకం సాధించి జాతీ య స్థాయిలో తెలంగాణ కీర్తి ప్రతిష్ఠలను చాటాలని ఆకాం క్షించారు. క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణ, మెరుగైన వస తులు కల్పిస్తే తెలంగాణ యువత అంతర్జాతీయ స్థాయిలో నూ రాణించగల సామర్థ్యం కలిగి ఉందని మంత్రి పేర్కొ న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. క్రీడాకా రులు పట్టుదల, క్రమశిక్షణతో నిరంతరం సాధన చేసి విజయాలు సాధించాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు.

ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు పంటల మార్పిడి అవసరం

- నీటి లభ్యత ఆధారంగా సాగు చేయాలి..
- పశుపోషణతో అదనపు ఆదాయం పొందాలి:
- మంత్రి వివేక్



నర్సాపూర్, నవంబర్ 9: ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి భూగర్భ జలాలు పడిపోతున్న నేపథ్యంలో రైతులు పంటల మార్పిడిపై దృష్టి పెట్టాలని మంత్రి వివేక్ వెంకటస్వామి సూచించారు. నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలని, పశు పోషణను అదనపు ఆదాయ వనరుగా అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు.మెదక్ జిల్లా రాంచంద్రాపూర్‌లో నిర్వహించిన సమగ్ర పశు సంవర్ధక శిబిరంలో ఆయన పాల్గొన్నారు. భూగర్భ జలమట్టాలు ఇప్పటికే మూడు మీటర్లు తగ్గాయని తెలిపారు. మెదక్ జిల్లా తాగునీటి అవసరాలకు సింగూరు జలాల వినియోగానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రాణహిత ప్రాజెక్టు అంశంపై మహారాష్ట్రతో చర్చలు జరపాల్సి ఉందన్నారు.

రేవంత్ వైఫల్యంతోనే కరువు



- తెలివితక్కువ తనంతో ప్రజలకు కష్టాలు
- ప్రింటింగ్‌ప్రెస్ కిరాయి ఎగ్గొట్టిన చరిత్ర నీది
- ముఖ్యమంత్రిపై మాజీ మంత్రి ఎర్రబెల్లి ఫైర్

హైదరాబాద్, నవంబర్ 09: బ్రోకర్ మాటలు చెప్పి, ప్రజలను నమ్మించి గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను నిండా ముంచుతున్నారని, ఆయన పాలనలో ప్రజల బతుకులు దర్భరంగా మారాయని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. తెలివి తక్కువగా ఆలోచించి నీళ్లెత్తకుండా నిర్లక్ష్యం చేసి కరువును ప్రజలపై రుద్దారని మండిపడ్డారు. మూడేండ్లలో చెప్పుకొనేందుకు చేసిందేమీ లేక కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతోపాటు తనపై కూడా వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని మండిపడ్డారు. 'రేవంత్‌రెడ్డీ.. నీ చరిత్ర ఏందో ప్రజలం దరికీ తెలుసు. ప్రింటింగ్ ప్రెస్‌పెట్టి రెంట్ ఎగ్గొట్టిన నీకు మా గురించి మాట్లాడే అర్హత ఎక్కడిది?' అని ప్రశ్నించారు. తాను ప్రజల మద్దతుతో ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలిచి, మంత్రిగా విప్లవాత్మక నిర్ణయాల్లో భాగస్వామినయ్యానని పేర్కొన్నారు. అలాంటి తనసుద్దేశించి మరోసారి ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ఆధారాలు సహా రేవంత్‌రెడ్డి చేసిన చిల్లర పనులు బయటపెడుతానని హెచ్చరించారు.సోమవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. పదేండ్లలో కేసీఆర్ ఏమీ చేయలేదని బదనాం చేయడం దుర్మార్గమని విమర్శించారు. పదేండ్లకు ముందు తెలంగాణ ఎట్లుండే.. కేసీఆర్ పాలనలో ఎట్లున్నదో ప్రజలం దరికీ తెలుసనని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఏడు గంటల కరెంటు కూడా వచ్చేది కాదని, ప్రతిపక్షంలో ఉన్న తాము ఎండిన పంటలు, కాలిపోయిన మోటర్లు అసెంబ్లీకి తెచ్చి ధర్నాలు చేస్తే, ఆ ధర్నాలో రేవంత్‌రెడ్డి కూడా కూర్చున్నారని గుర్తుచేశారు. నాడు మహారాష్ట్ర నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తాము పోరాడితే, రేవంత్‌రెడ్డి వెన్నుచూపి పారిపోయారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ వచ్చిన తర్వాత కాళేశ్వరం కట్టారని, 24 గంటల కరెంటు ఇచ్చి ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని కొనియాడారు. నాడు కేసీఆర్ హయాంలో ఎక్కడా కరువు మండలాలు లేవని, దేవాదుల వద్ద బరాజ్ లేకున్నా నీళ్లు ఎత్తిపోశామని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ వచ్చిన తర్వాత మళ్లీ కరువు నష్టం ఇవ్వాల్సిన దుస్థితి దాపురించిందని మండిపడ్డారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆరోపించారు. లక్షల క్యూసెక్కుల వరద వెళ్లినా దెబ్బతినని మేడిగడ్డ బరాజ్ కేవలం కొద్దిపాటి వరద ఉన్నప్పుడు కుంగిపోవడంపై అనుమానం వ్యక్తంచేశారు. మేడిగడ్డ కుంగిన రోజు బాంబు పేలిన శబ్దం వచ్చిందని అక్కడి రైతులు చెప్తున్నారని పేర్కొన్నారు. కరోనా కాలంలో అన్ని రాష్ట్రాలు చేతులెత్తేస్తే కేసీఆర్ ధైర్యంగా ఎదుర్కొన్నారని, కార్మికులు, కర్షకులను కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని చెప్పారు. రేవంత్‌రెడ్డి మాత్రం కరువు వస్తే ప్రతిపక్షంపై నెపంనెట్టి చేతులెత్తేస్తున్నారని ఎద్దేవా చేశారు. 'రేవంత్‌రెడ్డీ.. దేవాదుల ద్వారా నీరందిస్తే పాలకుర్తిని కరువు మండలంగా ఎందుకు ప్రకటించావు?' అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా గ్రామాలకు రావాలని సవాల్ చేశారు. మూడేండ్లలో ఉద్ధరించిందేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ఎన్ని జన్మలెత్తినా మళ్లీ గెలువడని, కొడంగల్‌లోనూ డిపాజిట్ గల్లంతవడం ఖాయమని పేర్కొన్నారు. మూడేండ్లలో ప్రజలకు చేసిన మేలు, నెరవేర్చిన హామీల గురించి చెప్పకుండా కేటీఆర్ గడ్డం గురించి అడ్డదిడ్డంగా మాట్లాడటం దుర్మార్గమని మండిపడ్డారు.

'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకల్లో పాల్గొన్న పొంగులేటి



ఖమ్మం,నవంబర్ 09 : తెలంగాణా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా పాలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఆయా వేడుకల్లో పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలం కామంచికల్, ముత్యాలగూడెం, నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం, కూసుమంచి మండలంలోని పాలేరు, భోజ్యాతండా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహాల్లో నిర్వహించిన దీపావళి వేడుకలకు మంత్రి హాజరయ్యారు.ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ, పేదల ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇళ్లుగా అభివర్ణించారు. ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో మంజూరు చేసిన ఇళ్లలో సుమారు 2 లక్షల 21 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని చెప్పారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి నూతన వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఖజానాకు కాసుల వర్షం!

- అక్టోబర్‌లో రూ.7,735 కోట్ల పన్నుల ఆదాయం.. 22.16 శాతం వృద్ధి



హైదరాబాద్, నవంబర్ 9: తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ ఆదాయంలో గణనీయమైన వృద్ధి నమోదైంది. 2026 అక్టోబర్‌లో జీఎస్టీ, వ్యాట్, ప్రొఫెషనల్ ట్యాక్స్ రూపంలో రూ.7,735 కోట్ల ఆదాయం సమకూరింది. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 22.16 శాతం వృద్ధి నమోదైంది.ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు మొత్తం రూ.52,110 కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాది ఇదే కాలంలో వచ్చిన రూ.44,598 కోట్లతో పోలిస్తే 16.85 శాతం పెరుగుదల నమోదైంది. పన్నుల వసూళ్లు ఇదే స్థాయిలో కొనసాగితే 2026--27 బడ్జెట్ లక్ష్యాలను చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

సదర్ ఉత్సవం.. నారాయణగూడలో ట్రాఫిక్ ఆంక్షలు

- రాత్రి 7 నుంచి ఉదయం 4 వరకు వాహనాల దారి మళ్లింపు.. కేశవ్ మెమోరియల్‌లో పార్కింగ్



హైదరాబాద్, నవంబర్ 9: నారాయణగూడ వైఎంసీఏ వద్ద నవంబర్ 10 రాత్రి నిర్వహించనున్న సదర్ ఉత్సవం నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఆంక్షలు విధించారు. రాత్రి 7 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 4 గంటల వరకు పలు మార్గాల్లో వాహనాలను దారి మళ్లించనున్నారు. రాంకోటి, లింగంపల్లి, కాచిగూడ, నారాయణగూడ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్-కోటి మధ్య ఆర్టీసీ బస్సులు బర్కత్‌పురా, పోస్ట్ ఆఫీస్ జంక్షన్ మీదుగా రాకపోకలు సాగించాలని సూచించారు. సందర్శకుల కోసం కేశవ్ మెమోరియల్ కాలేజీ మైదానంలో 400 ద్విచక్ర వాహనాలు, 400 కార్ల పార్కింగ్ సదుపాయం కల్పించారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

సంపాదకీయం

కూకట్‌పల్లిలో భారీ అగ్నిప్రమాదం

ఇచ్చిన సమాచారంతో హుటాహుటిన చేరుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు ,సిబ్బంది. ఐదు అగ్నిమాపక వాహనాతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ఈ ఘటన పై ఫైర్ ఆఫీసర్ జగన్ మోహన్ వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. పేపర్ ప్లేట్స్,టి కప్పుల కంపెనీలో చెలరేగిన మంటలు,పక్కనే ఉన్న నెయ్యి గోదాము, హాల్దిరామ్స్ గోదాముల్ మంటలు వ్యాపించడం జరిగిందని,నెయ్యి గోదాము ఉండటం వలన మంటలు భారీగా వ్యాపించడంతో,ఐదు అగ్నిమాపక వాహనాలతో , మంటలను అదుపులోకి తేవడం జరిగిదని,అగ్నిప్రమాదంలో 4 టాటా ఎస్ వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి, మూడు కంపెనీలు పూర్తిగా అగ్నికి ఆహుతి అవగా,మంటల ధాటికి ఒక వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయని తెలిపారు.

సైబర్ భద్రతపై రాజీపడొద్దు

చేయని పాత సాఫ్ట్‌వేర్లు, తప్పుగా కాన్ఫిగర్ చేసిన ఇంటర్నెట్ వ్యవస్థలు, కస్టమర్ల ఫిర్యాదుల పోర్టళ్లలోని సాంకేతిక లోపాలను లక్ష్యంగా చేసుకుంటున్నారని హెచ్చరించారు. ఆటోమేటెడ్ ఫండ్ డిస్బర్స్‌మెంట్ వ్యవస్థలు, పేమెంట్ ఏపీఐల ద్వారా క్షణాల్లో కోట్లాది రూపాయలను మ్యూల్ ఖాతాలకు మళ్లించి, పోలీసులకు ఆధారాలు చిక్కకుండా డిజిటల్ రికార్డులను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

సైబర్ దాడులను అడ్డుకునేందుకు కీలక సూచనలు

ఆర్థిక సంస్థలు తక్షణమే పలు రక్షణ చర్యలు చేపట్టాలని సీపీ సజ్జనర్ సూచించారు.
- వినియోగంలో లేని, గతంలో పరీక్షల కోసం రూపొందించి వదిలేసిన పాత ఏపీఐలను వెంటనే తొలగించాలి.
- నగదు విడుదల చేసే కీలక వ్యవస్థలకు పటిష్ఠమైన భద్రత కల్పించాలి.
- సంస్థల్లో వినియోగించే సాఫ్ట్‌వేర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి.
- ఇంటర్నెట్‌తో అనుసంధానమైన కస్టమర్ పోర్టళ్ల భద్రతను ప్రతిరోజూ సమీక్షించాలి.
- అసాధారణ వేగంతో, భారీ మొత్తాల్లో జరిగే లావాదేవీలను గుర్తించేలా ప్రత్యేక పరిమితులు విధించాలి.
- నిధులు అందుకునే లబ్ధిదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.
- నగదు బదిలీకి ముందు పూర్తిస్థాయి కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలి.
- కీలక లావాదేవీలకు ఉన్నతాధికారుల ఆమోదాన్ని తప్పనిసరి చేయాలి.

అలాగే ఆకస్మిక సైబర్ దాడులు జరిగినప్పుడు సమర్థంగా స్పందించేందుకు ఐటీ, సైబర్ భద్రతా విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సిబ్బందిని అప్రమత్తంగా ఉంచేందుకు తరచూ 'రెడ్ టీమ్' మాక్ డ్రిల్స్ నిర్వహించాలని తెలిపారు.డిజిటల్ వ్యవస్థల్లో చిన్నపాటి భద్రతా లోపం కూడా తలెత్తకుండా సంస్థలు అత్యున్నత ప్రమాణాలు పాటించాలని, పౌరుల ఆర్థిక భద్రత దృష్ట్యా ముందస్తు నివారణ చర్యలు అత్యంత కీలకమని సీపీ పునరుద్ఘాటించారు.

సైబర్ మోసానికి గురైతే వెంటనే ఫిర్యాదు చేయండి

ఎవరైనా అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలను గుర్తించినా, సైబర్ మోసానికి గురైనా ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫోన్ చేయాలని లేదా ఎఎఎవతీఎతీఅఎవ.స్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అగ్రి వీసీ వేధింపులపై ఆగ్రహం

కమిషన్ సోమవారం నోటీసులు జారీ చేసింది. ఈ నెల 12న స్వయంగా విచారణకు హాజరుకావాలని పేర్కొన్నది.పదిరోజుల క్రితమే ఫిర్యాదు చేసినా వీసీ జానయ్యపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో బాధితురాలు తేజశ్రీ మూడు రోజుల్లో రెండుసార్లు మీడియా ముందుకు వచ్చి కన్నీటి పర్యంతమయ్యారు. నిందితుడికి ఉన్న రాజకీయ పలుకుబడి, ఉన్నతస్థాయి అండదండల వల్లే కేసును తొక్కిపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మహిళలకు ఇంత అన్యాయం జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని, సీఎం అండతోనే కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు.వీసీ బాధితుల జాబితాలో మరికొందరు మహిళలు ఉన్నట్టు చెప్తున్నారు. ఒక పక్క నిరసనలు జరుగుతుండగానే వీసీ జానయ్య తనతోనూ అను చితంగా ప్రవర్తించినట్టు మరో మహిళా ప్రొఫెసర్ కంటతడి పెట్టారు. తన సహచర మహిళా ప్రొఫెసర్‌తో పాటు మరొక మహిళను ఉద్దేశించి 'మీరిద్దరూ మొగుడు పెళ్లాంలా వర్సిటీలో తిరుగుతున్నారు' అంటూ అసభ్యకర వ్యాఖ్యలతో తీవ్రంగా వేధించారని మరో మహిళా ప్రొఫెసర్ ఆవేదన వ్యక్తంచేశారు.

బాణసంచా దుకాణంలో భారీ అగ్నిప్రమాదం

రద్దీ ప్రాంతాల్లో బాణ సంచా దుకాణాల ఏర్పాటుపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుకాణా నికి అనుమతులు ఉన్నాయా? భద్రతా నిబంధనలు పాటించారా? అనే అంశా లపై అధికారులు విచారణ జరిపి, ప్రమా దానికి గల కారణాలు, నష్ట వివరాలు వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు. రద్దీ ప్రాంతాల్లో బాణసంచా దుకాణాల ఏర్పాటుపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇది తుగ్లక్ ప్రభుత్వం..

హైదరాబాద్, నవంబర్ 09: రాష్ట్ర ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రజలు లేకుండానే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నదని, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం కాకుండానే మూసీ సుందరీకరణ పనులకు టెండర్లు పిలుస్తున్నదని మండిపడ్డారు.రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్న సమయంలో మూసీ సుందరీకరణ పనులు చేపట్టడం ఏందని ప్రశ్నించారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే ఇది తుగ్లక్ ప్రభుత్వమా? అని అనుమానం కలుగుతున్నదని సోమవారం ఎక్స్ వేదికగా దెప్పిపొడిచారు.

జనవరి 25 నుంచి జనగణన..

చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అనంతరం జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు జనాభా లెక్కల సేకరణ చేపడుతారు. జనాభా గణనకు సంబంధించి రిఫరెన్స్ తేదీగా మార్చి 1వ తేదీ అర్ధరాత్రి 12 గం టలను (00:00 గంటలు) నిర్ణయించారు. జనగణన వివరాల సేకరణలో ఈ తేదీని ప్రామాణికంగా తీసుకోను న్నారు. కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం మణిపూర్ (తదుపరి ప్రకటన వెలువడే వరకు), గోవా, ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతంతోపాటు హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకశ్మీర్‌లోని మంచు ప్రభావిత ప్రాంతాలకు ఈ షెడ్యూల్ నుంచి మినహాయింపు ఇచ్చారు.మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రకటించిన తేదీల ప్రకారం జనాభా గణన నిర్వహించనున్నారు. తెలంగాణలో జనగణన ప్రక్రియకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్లు, ప్రధాన జనగణన అధికారులు, సంబంధిత శాఖల అధిపతులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాలు జారీచేశారు.

రైలు పట్టాలపై తల్లీకూతుళ్లు..

- రెప్పపాటులో రక్షించిన పోలీసులు

హైదరాబాద్, నవంబర్ 09:



రైల్వే పట్టాలపై ఆత్మహత్యకు యత్నించిన తల్లీ కూతుళ్లను ఘట్‌కేసర్ పోలీసులు సకాలంలో స్పందించి రక్షించారు. డయల్-100కు అందిన సమాచారం రెండు ప్రాణాలను కాపా డేందుకు దోహదపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఎన్ఎఫ్‌సీ నగర్ రైల్వే ట్రాక్‌పై ఓ మహిళ తన కుమా ర్తెతో కలిసి ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే అప్రమత్తమైన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పెట్రోలింగ్-2 సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. రైల్వే పట్టాలపై ఉన్న మహిళను, ఆమె కుమార్తెను సురక్షితంగా రక్షించారు. పోలీసుల విచారణలో భర్త వేధింపుల కారణంగా మహిళ తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలిసింది. దీంతో పోలీసులు ఆమెకు ధైర్యం చెప్పి కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం తల్లీకూతుళ్లను సురక్షితంగా మహిళ సోదరి వద్దకు అప్పగించారు. సమయస్ఫూర్తితో స్పందించి రెండు ప్రాణాలను కాపాడిన పెట్రోలింగ్-2 ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ పరమేష్‌తో పాటు సిబ్బందిని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ అభినందించారు.

అల్దాస్ జానయ్య లైంగిక వేధింపులు

- మాట వినకుంటే ట్రాన్స్‌ఫర్ చేస్తానని వార్నింగ్
- ప్రెస్‌మీట్‌లో వివరాలు వెల్లడించిన బాధితురాలు
- ఫిర్యాదు చేసినా కేసు పెట్టని పోలీసులు

హైదరాబాద్, నవంబర్ 09: ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటీఎస్ ఏయూ) వైస్ చాన్స్ లర్ అల్దాస్ జానయ్యపై అదే విద్యాసంస్థకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ లైంగిక వేధింపుల ఆరోపణలు చేయడం రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపుతున్నది. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వీసీ వ్యవహారశైలిని మీడియాకు వివరిస్తూ బాధితురాలు కన్నీటిపర్యంతమయ్యారు. జానయ్య 'బయోలాజికల్ నీడ్స్' అనే పదం వాడటం, నువ్వు 20 ఏండ్ల క్రితమే పుట్టి ఉంటే నిన్ను పెండ్లి చేసుకునేవాడిని, నీతో ఏకాంతంగా సమయం గడుపాలని ఉన్నది, ఒక్కసారన్న నాతో ఢిల్లీకి రావాల్సిందే' అంటూ వీసీ అత్యంత అసభ్యక రమైన పదజాలంతో మాట్లాడి తనను మానసికంగా, వృత్తి పరంగా తీవ్ర క్షోభకు గురిచేశారని ఆరోపించారు. 'నీకు చిన్నచిన్న పిల్లలు ఉన్నారు. నీ భర్త ఎక్కడో అబుదాబిలో ఉంటడు.నిన్ను నువ్వు ప్రూవ్ చేసుకోకపోతే ట్రాన్స్‌ఫర్ చేస్తా' అని చెప్పేసరికి భయమేసిందని తెలిపారు. ఎందు కంటే ఆయనకు పొలిటికల్ పవర్ ఉన్నది. ఆర్థికంగా కూ డా బలవంతుడు..చాలామంది ఆయనకు మద్దతిచ్చే వాళ్లు కూడా ఉన్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న తానే ఆత్మగౌరవాన్ని కాపాడుకోలేకపోతే ఇక ఎందుకు అనే ఒకే ఒక్క కారణంతో పది రోజుల క్రితం వెళ్లి డీజీపీకి ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. ఫిర్యాదుపై ఎలాం టి చర్యలు తీసుకోకపోగా కేసును వెనకి తీసుకోవాలంటూ తీవ్రస్థాయిలో ఒత్తిళ్లు, బెదిరింపులు ఎదురవుతున్నాయని పేరొన్నారు. 'ఈ వ్యవహారం బయటకు వస్తే నీ పరువే పోతుంది, వెంటనే ఫిర్యాదును ఉపసంహరి ంచుకో' అంటూ బెదిరించడంతో ఇక ఏ దికూతోచక ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవడానికి నేరుగా మీడియా ముందుకు వచ్చి వాస్తవాలను వెల్లడిస్తున్నట్టు చెప్పారు.

పారదర్శకంగా వ్యవహరిస్తున్నందుకే ఆరోపణలు : మహిళా ఉద్యోగులు

విశ్వవిద్యాలయంలో పరిపాలన, బదిలీల్లో పారదర్శకంగా వ్యవహరిస్తున్నందుకే వీసీపై కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వర్సిటీ బోధన, బోధనేతర మహిళా ఉద్యోగులు స్పష్టంచేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్యోగులు భార్గవి, మాధవీలత, హేమలత, శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడారు. ఆరోపణలు చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ తేజశ్రీ చాలాకాలంగా హైదరాబాద్‌లో పనిచేస్తుండటంతో మరోచోట 12 ఏండ్లుగా పనిచేస్తున్న వ్యక్తిని ఇక్కడకు, అతని స్థానంలో తేజశ్రీని బదిలీ చేశారని అన్నారు. దాంతోపాటు పదవీ విరమణ వయస్సు పెంచలేదన్న అక్కసుతో కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఈ ఆరోపణలు చేయిస్తున్నారని ఆరోపించారు. ఈ అంశంపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను నిగ్గుతేల్చాలని కోరారు.

పోలాండ్‌లో కాల్పుల ఘటన..

- ఆరుగురు మృతి, గన్‌మెన్ ఇంట్లో మరిన్ని మృతదేహాలు



క్రాకోవ్,నవంబర్ 09: పోలాండ్‌లో ఓ ఉన్మాది కా ల్పులకు తెగించాడు. క్రాకోవ్ నగరంలో ఈ ఘటన జరిగింది. సిటీ సెంటర్‌లోకి గన్‌తో వచ్చిన అతను తన కారు నుంచి జనంపైకి ఫైరింగ్ చేశాడు. సా యుధుడు చేసిన దాడిలో ఆరుగురు మృతిచెం దారు. ఓ బ్రిటీష్ పౌరుడు కూడా ప్రాణాలు కోల్పో యాడు. ముగ్గురు పోలాండ్ స్థానికులు ఉన్నారు. మరో ఇద్దర్ని గుర్తించాల్సి ఉన్నది. ఉన్మాది కాల్పుల్లో మొత్తం 16 మంది గాయపడ్డారు. బ్రిటన్, జర్మనీ, ఆస్ట్రియా, పోర్చుగల్, రష్యాకు చెందిన దేశీయులు గాయపడ్డారు. కాల్పులు జరిపిన వ్యక్తిని 25 ఏళ్ల ఉంటాడని భావిస్తున్నారు. మిలిటరీ తరహా దుస్తు ల్లో వచ్చిన అతను దాడికి పాల్పడ్డాడు.అటాక్ కోసం మిలిటరీ వెపన్ వాడినట్లు తెలుస్తోంది. తన వాహనంలో మరిన్ని ఆయుధాలు ఉన్నట్లు గుర్తిం చారు. అనుమానితుడిది రేడికల్ భావజాలం ఉన్న ట్లు తెలుస్తోంది. అతివాద ఐడియాలజీతో అతను ప్రేరణ పొందినట్లు పోలాండ్ మంత్రి ఒకరు తెలిపా రు. అనుమానితుడి ఇంట్లో సోదాలు చేస్తున్నట్లు పోలాండ్ ప్రధాని డోనాల్డ్ టస్క్ చెప్పారు. అతని రూమ్‌లో మరో ముగ్గురి మృతదేహాలను గుర్తిం చారు. ఆ మృతులు అతని ఫ్యామిలీ సభ్యులే అని పోలీసులు భావిస్తున్నారు. పోలాండ్‌లో సామూహిక కాల్పుల ఘటనలు జరగడం అత్యంత అరుదు. కానీ క్రాకోవ్‌లోని మెయిన్ మార్కెట్ స్క్వేర్‌లో ఆ ఘటన జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

క్రాకర్స్ షాపులోకి దూసుకెళ్లిన రాకెట్..

భారీగా ఎగిసిపడ్డ మంటలు..



హైదరాబాద్, నవంబర్ 09: దీపావళి సందర్భంగా క్రాకర్స్ కాల్చేటపుడు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీ సులు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తుంటారని తెలిసిందే. అయితే పటాకాయలు కాల్చేటపుడు ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్న ప్రమాదాలు జరుగు తుంటాయి. సికింద్రాబాద్ పరిధిలో దీపావళి సంబురాలు భారీ అగ్ని ప్రమాదానికి కారణమయ్యాయి.సికింద్రాబాద్ పరిధిలోని సీతాఫల్‌మండిలో దీపావళికి అం టించిన ఓ రాకెట్ బాణసంచా దుకాణంలోకి దూసుకెళ్లింది. దీంతో ఒక్కసారిగా షాపులోని క్రాకర్స్ అన్నీ పేలి, మంటలు భారీగా ఎగసిపడ్డా యి. మంటలు రావడంతో జనాలు, వాహనాలు భయంతో పరుగులు పెట్టారు. సమాచారమం దుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్ల సాయం తో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్నిప్రమాదంలో జరిగిన నష్టానికి సంబంధించి వివరాలు తెలియాల్సి ఉంది.

అర్హులైన కుటుంబానికే ఇందిరమ్మ ఇల్లు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం, నవంబర్ 9: జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పాటు ప్రభు త్వ సంక్షేమ కార్యక్రమాలపై కీలక వివరాలు వెల్ల డించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలో ప్రజాపాలన ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తోందని చెప్పారు.ఖమ్మం, నవంబర్ 8: జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై కీలక వివరాలు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తోందని చెప్పారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మంత్రి పొన్నం ప్రభాకర్



హనుమకొండ, నవంబర్ 9: జిల్లాలోని పలు మండలాల్లో.. లబ్ధిదారులకు అంద జేసిన ఇందిరమ్మ ఇళ్లలో నిర్వహించిన దీపావళి సంబరాలల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. హన్మకొండ జిల్లాలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ నూతన ఇళ్లల్లో దీపావళి పండుగ జరుపుకున్నారు. వారితో కలిసి బాణాసంచా పేల్చారు. అనంతరం లబ్ధిదా రులకు స్వీట్లు పంచిపెట్టారు. 'ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళి సెలబ్రేషన్ చేసుకో వడం చాలా సంతోషంగా ఉంది. పేదల కళ్లల్లో ఆనందం చూసేందుకు మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. నా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళి జరుపుకోవడం మరిచిపోలేని అనుభూతిని ఇచ్చింది' అని మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

కూకట్‌పల్లిలో భారీ అగ్నిప్రమాదం..



హైదరాబాద్, నవంబర్ 09: కూకట్‌పల్లిలోని ఆస్బెస్టాస్ కాలనీలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పేపర్ టీ కప్పులు, ప్లేట్స్ తయారీ కంపెనీలో సోమవారం తెల్లవారుజామున ఒక్కసారిగా మం టలు చెలరేగాయి. గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బ ందికి సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమా పక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని 4 ఫైర్‌ఇంజిన్లతో మంటలను అదుపుచేశారు. షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కేసీఆర్ మరోసారి సీఎంగా బాధ్యతలు చేపడితేనే తెలంగాణకు మోక్షం



హైదరాబాద్, నవంబర్ 09:తెలంగాణ ప్రదాత, స్వరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్య తలు చేపడి తేనే రాష్ట్రం బాగుపడుతుందని మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజక వర్గం, హత్నూర మండల రైతులు అన్నారు. హత్నూర మండలం నుంచి పాదయాత్రగా వచ్చి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆదివారం ఎర్రవెల్లి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కేసీఆర్ మరోసారి సీఎంగా ఉంటేనే వ్యవసాయ, రైతన్నల సమస్యలు తీరుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మధుర గ్రామ సర్పంచ్ నవీన్ గౌడ్, ఉదయ్ కిరణ్, రాజీవ్ గాంధీ, నర్సింహ, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి ఆకాంక్షల మేరకు కష్టాలు త్వరలోనే తొలగిపోతాయని భరోసానిచ్చారు.

బీటీ రోడ్డు రెన్యువల్ కోసం గాజులపేట గ్రామస్తుల పాదయాత్ర



మహబూబ్ నగర్ జిల్లా, నవంబర్ 9 : మహబూబ్ నగర్ రూరల్ మండలం గాజులపేట గ్రామం నుండి చీఎ 44 వరకు బీటీ రోడ్డు రెన్యువల్, మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులు పాదయాత్ర చేపట్టా రు.గ్రామం నుండి హైద్రాబాద్ బెంగళూరు జాతీయ రహదారి వరకు చేపట్టిన ఈ పాదయాత్రలో గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపారని.. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయకుండా మూడేళ్లుగా నిర్లక్ష్యం చేస్తుందని మండి పడ్డారు.గాజులపేట గ్రామస్తులు ఓట్లు వేయలేదనే కక్ష్యతో రోడ్డు పనులను స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పట్టించుకోవట్లేదని ఆరోపించారు. గుంతల రోడ్డులో వెళ్లాలంటేనే భయంగా ఉందంటు న్నారు గాజులపేట వాసులు. ప్రమాదల బారిన పడి గాయపడుతు న్నామని, గర్భిణీ స్త్రీలు జూనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళాలంటే ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

హైదరాబాద్‌లో స్క్వాష్ బీఐ గ్లోబల్ కేంద్రం

రూ.100 మిలియన్ డాలర్ల పెట్టుబడి లక్ష్యం..

275 మందికి ఉద్యోగాలు

హైదరాబాద్: అమెరికాకు చెందిన స్క్వాష్ బీఐ సంస్థ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ప్రారంభించింది. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.రానున్న ఐదు నుంచి ఏడేళ్లలో హైదరాబాద్‌లో 100 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి తెలిపారు. ఈ కేంద్రం ద్వారా 275 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఏఐ, డేటా ఇంటెలిజెన్స్, బిజినెస్ అనలిటిక్స్ రంగాల్లో కార్యకలాపాలు విస్తరించనున్నట్లు వెల్లడించారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

బేగంబజార్‌లో భారీ
జూద ముఠా గుట్టురట్టు

- గోషామహల్ పోలీసుల మెరుపు దాడి.. 16 మంది అరెస్ట్, మరో 12 మంది పరారీ
- రూ.23,800 నగదు, 3 పేకాట సెట్లు, 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం



హైదరాబాద్, నవంబర్ 09:

నగరంలో అక్రమ జూద కార్యకలాపాలపై గోషామహల్ పోలీసులు కొరడా ఝుళిపించారు. బేగంబజార్ ఫిష్ మార్కెట్ ప్రాంతంలోని ధనలక్ష్మి ఫిష్ గోదాంలో నిర్వహిస్తున్న జూద స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేసి 16 మందిని అరెస్ట్ చేశారు. మరో 12 మంది నిందితులుపరారీలోఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

అర్ధరాత్రి పోలీసుల దాడి..గోషామహల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బేగంబజార్ ఫిష్ మార్కెట్ వద్ద రెండు పక్కపక్క గదుల్లో 'అందర్-బాహర్', 'తీన్ పత్తి' పేర్లతో పేకాట నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో నవంబర్ 8వ తేదీ అర్ధరాత్రి 12.20 గంటలకు పోలీసులు దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా డబ్బులతో పేకాట ఆడుతున్న 16 మందిని అదుపులోకి తీసుకున్నారు.

నిందితుల వివరాలు..అరెస్టయిన వారిలో గుల్షన్ సింగ్, అంకిత్ సింగ్, విజయ్ రాజ్ సింగ్, వికాస్ బిరాదార్, గాడేకర్ అనిల్, అక్షిత్ సింగ్, అంకిత్, కరణ్ సోంకర్, హరి ఓం, ప్రీతమ్, మనీష్, భాను, ప్రకాష్, అంకిత్ కుమార్, సందీప్ నిషాగ్, ప్రేమ్ శంకర్ ఉన్నారు. వీరితో పాటు అడప్ప, అర్జున్ సింగ్, అభిషేక్, అజయ్, దినేష్, మిథున్, అశుతోష్, ధీరజ్, కార్తీక్ సింగ్, వికాస్ సింగ్, విశాల్ సింగ్ తదితర 12 మంది పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

– పేకాటలో పందెం కోసం ఉపయోగిస్తున్న నగదు రూ.23,800., మూడు పేకాట ముక్కల సెట్లు,– ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్ ఒకటి.

– వివో మొబైల్ ఫోన్లు మూడు.కేసు నమోదు..

పరారీలో ఉన్నవారి కోసం గాలింపు,ఈ ఘటనపై గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 419/2026 కింద తెలంగాణ గేమింగ్ యాక్ట్ సెక్షన్లు 3, 4తో పాటు బీఎన్ఎస్ సెక్షన్ 112(2) కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ప్రజలకు పోలీసుల హెచ్చరిక

చట్టవిరుద్ధమైన జూద కార్యకలాపాలను నిర్వహించడం, ప్రోత్సహించడం లేదా వాటిలో పాల్గొనడం చేయవద్దని పోలీసులు హెచ్చరించారు. వ్యాపార సముదాయాల యజమానులు తమ ప్రాంగణాల్లో ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు అవకాశం కల్పించవద్దని సూచించారు.అక్రమ జూదం లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా 100/112 నంబర్లకు తెలియజేయాలని గోషామహల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. శ్రావణ్ కుమార్ ప్రజలను కోరారు.

అమ్మవారి ఆలయానికి పోటెత్తిన భక్తులు

హైదరాబాద్, నవంబర్ 09:

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని చార్మినార్ సమీపంలోని శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజామున నుంచే ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపో యాయి. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు నాలుగు క్యూలైన్లు ఏర్పాటు చేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దీపావళి సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించడంతో భక్తులను విశేషంగా



ఆకట్టుకుంది. ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

అమ్మవారిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు

దీపావళి సందర్భంగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ స్థానంలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా దంపతులు భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.



పెద్ద నోట్ల రద్దుకు పదేళ్లు



- ఒక మోసపూరిత ప్రయోగం, ఒక దేశం చెల్లించిన మూల్యం
- బహుజన ప్రజాస్వామ్య సంఘర్షణ సమితి

హైదరాబాద్, నవంబర్ 09:

టీవీ ముందు కూర్చున్న 130 కోట్ల భారతీయులకు ఒక్క ప్రకటనతో గుండె ఆగినంత పనైంది. "ఇవాళ అర్ధరాత్రి నుండి రూ.500, రూ.1000 నోట్లు చెల్లవు" అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు.ఆ రోజు చెప్పిన మాటలు ఇంకా మన చెవుల్లో మోగుతున్నాయి – "బ్లాక్ మనీ తీసుకొస్తాం, నకిలీ నోట్లు పోతాయి, ఉగ్రవాదానికి డబ్బు ఆగుతుంది, 50 రోజులు ఓపిక పట్టండి, దేశం బంగారు భవిష్యత్తు వైపు వెళ్తుంది"పదేళ్లు గడిచాయి. ఇప్పుడు లెక్క అడుగుదాం! 1.బ్లాక్ మనీఏది?ఎక్కడ? మోదీ గారు అన్నారు-లక్షల కోట్ల బ్లాక్ మనీ బయటకు రాదు, బడాబాబులు దెబ్బతింటారు అని.కానీ RBI లెక్కలు ఏం చెబుతున్నాయి?రద్దు చేసిన నోట్లు మొత్తం 15.42 లక్షల కోట్లు. అందులో బ్యాంకులకు తిరిగి వచ్చింది 15.31 లక్షల కోట్లు – అంటే 99.3%! అంటే బ్లాక్ మనీ ఎక్కడా దొరకలేదు. దొరకాల్సిన దొంగలు తమ డబ్బును ముందే మార్చేసుకున్నారు. బ్యాంకుల్లో లైన్లో నిలబడింది ఎవరు? బడాబాబు కాదు, పేదవాడు. తన సొంత డబ్బు కోసం తన పిల్లల ఆకలి తీర్చడానికి ఎండలో, వానలో క్యూలో నిలబడి ప్రాణాలు పోగొట్టుకున్నది సామాన్యుడు. 100 మందికి పైగా క్యూలో చనిపోయారు. దానికి ఎవరు బాధ్యులు?బ్లాక్ మనీ నగదు రూపంలో ఉండదని ఆర్థిక శాస్త్రం ముందే చెప్పింది. అది బంగారం, భూములు, బినామీ కంపెనీలు, స్విస్ బ్యాంకుల్లో ఉంటుంది. అది తెలిసీ, పేదోడి జేబులో ఉన్న 500 నోటు మీద దాడి చేయడం ఏమిటి?చచచచ 2. నష్టపోయింది ఎవరు? లాభపడింది ఎవరు?నోట్ల రద్దు వల్ల చచ్చింది చిన్న వ్యాపారం. కూలీ, రైతు, చేనేత కార్మికుడు, తోపుడు బండి వాడు, మహిళలు.

– రైతుకు విత్తనాలు కొనడానికి డబ్బు లేదు. పంట చేతికి రాలేదు.

– నిర్మాణ రంగం కుదేలైంది. లక్షలాది మంది కూలీలు పని లేక ఊర్లకు వెళ్లిపోయారు.

– చిన్న చిన్న పరిశ్రమలు మూతపడ్డాయి. ఇప్పటికీ కోలుకోలేదు.

మరి బడా కార్పొరేట్లు?వాళ్ల బ్యాంకు రుణాలు లక్షల కోట్లు మాఫీ అయ్యాయి. విజయ్ మాల్యా, నీరవ్ మోదీ లాంటి వాళ్లు దేశం విడిచి పారిపోయారు. పేదోడి 500 నోటు దొంగ నోటు, కార్పొరేట్ వాడి వేల కోట్ల ఎగవేత మాత్రం వ్యాపారం! ఇదేనా న్యాయం? 2016 లో చలామణిలో ఉన్న నగదు 17.77 లక్షల కోట్లు. ఇప్పుడు 2026 లో 43.16 లక్షల కోట్లు – అంటే 143% పెరిగింది. నగదు తగ్గలేదు, పెరిగింది. మరి నోట్ల రద్దు సాధించింది ఏమిటి?సాధించింది ఒక్కటే – పేదోడి డబ్బు మొత్తం బ్యాంకుల్లోకి తెచ్చి, ఆ డబ్బును కార్పొరేట్లకు అప్పుగా ఇవ్వడం. ఇది దేశ ప్రజల సంపదను దోచుకొని బడాబాబులకు అప్పగించిన కుట్ర కాదా?4. ఇది ఆర్థిక నిర్ణయం కాదు, రాజకీయ కుట్ర..మోదీ-బీజేపీ ప్రభుత్వం చేస్తున్నది అభివృద్ధి రాజకీయాలు కాదు, అబద్ధాల రాజకీయాలు.–ముందఅన్నారు– "ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు వేస్తాం" – వేశారా? లేదు.– తర్వాత అన్నారు – "బ్లాక్ మనీ తెస్తాం" – తెచ్చారా? లేదు.– ఇప్పుడు అం టున్నారు – "వికసిత్ భారత్" – కానీ పేదోడు ఇంకా పేదోడే. నోట్ల రద్దు అనేది ఒక ప్రయోగం కాదు, ఒక ప్రజల మీద చేసిన దాడి. ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా ప్రజలను అడగకుండా, పార్లమెంటులో చర్చ లేకుండా, 4 గంటల నోటీసుతో 86% కరెన్సీని రద్దు చేయడం నియంతృత్వం కాదా?

ముగింపు: పదేళ్ల తర్వాత కూడా బీజేపీ నాయకులు నోట్ల రద్దు విజయం గురించి చెప్పడానికి భయపడుతున్నారు. ఎందుకంటే చెప్పడానికి ఏ విజయమూ లేదు. మిగిలింది-క్యూలో చనిపోయిన వందలాది ప్రాణాలు, మూతపడిన దుకాణాలు, నాశనమైన జీవితాలు. బహుజనులుగా మనం మర్చిపోకూడదు. నవంబర్ 8 మనకు గుర్తు చేయాలి – మన డబ్బు, మన శ్రమ, మన ఓటు – వీటిని ఎవరి చేతిలోనో పెడితే ఏం జరుగుతుందో.ఈ దేశానికి కావాల్సింది టపాసుల్లాంటి ప్రకటనలు కాదు. కావాల్సింది రాజ్యాంగం, చదువు, ఉద్యోగం, న్యాయం.

హైదరాబాద్‌లో స్ప్లాష్ బీఐ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభం

- ఏఐ, డేటా ఇంటెలిజెన్స్, బిజినెస్ అనలిటిక్స్ రంగాల్లో కార్యకలాపాలు
- 275 మందికి ఉద్యోగ అవకాశాలు..
- 5-7 ఏళ్లలో 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి
- కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు





హైదరాబాద్, నవంబర్ 09:

హైదరాబాద్ : ప్రపంచ స్థాయి సాంకేతిక సంస్థలకు కేంద్రంగా ఎదుగుతున్న హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ సంస్థ తన కార్యకలాపాలను విస్తరించింది. అమెరికాలోని జార్జియా రాష్ట్రం డులూత్ కేంద్రంగా పనిచేస్తున్న స్ప్లాష్ బీఐ సంస్థ నగరంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ఏర్పాటు చేసింది. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ ప్రస్తుతం దేశంలోనే ప్రముఖ జీసీసీ కేంద్రంగా ఎదిగిం దన్నారు. నగరంలో 515కు పైగా జీసీసీలు ఉండగా, వాటిలో మూడు లక్షల మందికి పైగా నిపుణులు పనిచేస్తున్నారని వెల్లడించారు. గత ఏడాది దేశంలోనే అత్యధికంగా 70కి పైగా కొత్త జీసీసీలు హైదరాబాద్‌లో కార్యకలాపాలు ప్రారంభించాయని తెలిపారు. వచ్చే ఏడాదిలో మరో 100 జీసీసీలను నగరానికి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జీసీసీలను సంప్రదాయ సేవలకే పరిమితం చేయకుండా ప్రపంచ స్థాయి ఉత్పత్తుల రూపకల్పన, పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలకు కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ప్రొడక్ట్ ఇంజినీరింగ్ వంటి అధునాతన రంగాల్లో వాటి పాత్రను మరింత విస్తరించేలా ప్రోత్సాహం అందిస్తున్నామని పేర్కొన్నారు.

రూ.100 మిలియన్ డాలర్ల పెట్టుబడి లక్ష్యం

స్ప్లాష్‌బీఐ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 39 దేశాల్లో 500కు పైగా ఎంటర్‌ప్రైజ్ సంస్థలకు సేవలందిస్తోందని మంత్రి వివరించారు. రాబోయే ఐదు నుంచి ఏడేళ్లలో హైదరాబాద్‌లో 100 మిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు సంస్థ ముందుకొచ్చిందన్నారు. హైదరాబాద్ కేంద్రంగా డేటా ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌తో పాటు స్ప్లాష్ ఏఐ సామర్థ్యాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా కొత్తగా 275 మంది నిపుణులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, స్ప్లాష్‌బీఐ సీఈఓ నవీన్ మిగ్లానీ, సంస్థ ప్రెసిడెంట్, సీటీఓ కిరణ్ రెడ్డి పాశం తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌పై కాలుష్య పంజా..

- ఢిల్లీని తలపిస్తున్న భాగ్యనగరం!
- 410కి చేరిన నగర సగటు ఏక్యూఐ.. కొన్ని ప్రాంతాల్లో 685 నమోదు
- సాధారణ పరిమితిని మించిన పీఎం 2.5, పీఎం 10 స్థాయిలు

హైదరాబాద్, నవంబర్ 09:

భాగ్యనగరాన్ని వాయు కాలుష్యం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఒక పుడు ఆహ్లాదకర వాతావరణానికి పేరుగాంచిన హైదరాబాద్‌లో ప్రస్తుతం గాలి నాణ్యత ఆందోళనకర స్థాయికి పడిపోయింది. నగర సగటు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ూూ×) 410కి చేరినట్లు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిస్థితి ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రమాదకర స్థాయిలో ధూళి కణాలు

తాజా వివరాల ప్రకారం.. గాలిలోని సూక్ష్మ ధూళి కణాలైన పీఎం 2.5 స్థాయి 278 మైక్రోగ్రాములకు చేరింది. సాధారణ పరిమితి 60 మైక్రోగ్రాములు కాగా, పీఎం 10 స్థాయి 326 మైక్రోగ్రాములుగా నమోదైంది. ఈ స్థాయిలు ప్రజల ఆరోగ్యానికి



ముప్పుగా పరిణమించే అవకాశం ఉంది. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలున్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఐటీ కారిడార్‌లో పరిస్థితి మరింత తీవ్రం

నగరంలోని పలు ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత అధికంగా నమోదైంది. డిఫెన్స్ కాలనీలో ఏక్యూఐ 685గా ఉండగా, శేరిలింగంపల్లిలో 666, మణికొండలో 602, యాంబియన్స్ ఫోర్ట్‌లో 596, ఎన్‌బీటీ నగర్‌లో 582గా నమోదైనట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్ పరిసరాలు కాలుష్య హాట్‌స్పాట్‌లుగా మారుతున్నాయి.

కాలుష్యానికి ప్రధాన కారణాలు ఇవే!

పెరుగుతున్న వాహనాల రద్దీ, నిర్మాణ కార్యకలాపాలు, రోడ్లపై పేరుకుపోతున్న దుమ్ము, పారిశ్రామిక ఉద్గారాలు వాయు కాలుష్యానికి ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. ఐటీ కారిడార్‌లో నిరంతర నిర్మాణ పనులు, భారీగా పెరిగిన వాహనాల రాకపోకలు పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తున్నాయి.

తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్

కాలుష్య నియంత్రణకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని పౌరులు, పర్యావరణవేత్తలు కోరుతున్నారు. రోడ్లను క్రమం తప్పకుండా శుభ్రపరచడం, నిర్మాణ ప్రాంతాల్లో దుమ్ము వ్యాప్తిని అరికట్టడం, వాహన కాలుష్య తనిఖీలను కఠినతరం చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే హైదరాబాద్ ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రైతే రాజు..
రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం..

-పేదల భూములకు అన్యాయం జరగనివ్వను..
-ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తా
-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

బలగం టీవీ,వేములవాడ:

రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, రైతును రాజుగా చూడాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.

సోమవారం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని, మారుపాక గ్రామంలో నిర్మించిన వ్యవసాయ గోదామును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ

రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్, నాణ్యమైన విత్తనాలు అందించడంతో పాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

గతంలో రైతులు పండించిన ధాన్యానికి సరైన ధర లభించక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో 2006లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని అన్నారు . ప్రస్తుతం కనీస మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తూ రైతులకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తే అక్కడ విక్రయించుకోవచ్చని, లేదంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

మర్రిపల్లి గ్రామ భూముల వ్యవహారంలో కొందరు కావాలనే రాజకీయాలు చేస్తున్నారని, అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు . గతంలో 2015, 2016 సంవత్సరాల్లో సేకరించిన భూముల్లో 40 ఎకరాలు అప్పటి ప్రభుత్వ హయాంలోనే వివిధ అవసరాలకు కేటాయించారని, భూముల వ్యవహారాన్ని పారదర్శకంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తానని స్పష్టం చేశారు.

మర్రిపల్లి చెరువు అభివృద్ధి పనులను గత పదేళ్ల పాలనలో నిర్లక్ష్యం చేశారని,ప్రజా ప్రభుత్వం చెరువు పనులు పూర్తి చేసి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు. రైతులకు మేలు చేసే అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టించకుండా రాజకీయాలకు అతీతంగా సహకరించాలని కోరారు.



రైతులకు తక్కువ హోల్టేజీ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు వేములవాడ నియోజకవర్గంలో 19 నూతన విద్యుత్ ఉపకేంద్రాలను మంజూరు చేయించామని అన్నారు . 33/11 కేవీ, 132/33 కేవీ విద్యుత్ వ్యవస్థలను బలోపేతం చేస్తూ వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నమని అన్నారు .

ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి ప్రాజెక్టుల్లోకి గత ఏడాదితో పోలిస్తే తక్కువ నీరు చేరిందన్నారు. గత ఏడాది 400 టీఎంసీలకు పైగా నీరు చేరగా, ఈ ఏడాది 200 టీఎంసీలకు పైగా మాత్రమే చేరిందని వివరించారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఏర్పడిన పరిస్థితులను రాజకీయ కోణంలో చూడటం సరికాదని, రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని అన్నారు.గోదావరి జలాలను ఎగువ ప్రాంతాలకు తరలించి సాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మేడిగడ్డ బ్యారేజీ సమస్యల నేపథ్యంలో అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకుంటున్నామని తెలిపారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టులతో పాటు దుమ్ముగూడెం వద్ద ఇసుక సంచులతో నీటిని నిల్వ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు .

వేములవాడ ప్రాంతానికి రైతు విజ్ఞాన కేంద్రం మంజూరు కావడం సంతోషకరమని అన్నారు. సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ఈ కేంద్రం ద్వారా రైతులకు భూసార పరీక్షలు, పంటల ఎంపిక, నాణ్యమైన విత్తనాలు, అధిక దిగుబడులపై శాస్త్రీయ సూచనలు అందుతాయని తెలిపారు. రైతులకు అవసరమైన సేవలు అందించేందుకు తాత్కాలికంగా కార్యాలయం ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. రైతు సంక్షేమం, సాగునీటి వసతులు, విద్యుత్ సరఫరా, వ్యవసాయ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు..

-పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి
-జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

ప్రజావాణిలో ప్రజలు సమర్పించే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రజల నుంచి వినతులు, దరఖాస్తులు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 66 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 5 దరఖాస్తులు, వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో 2 దరఖాస్తులు అందాయి. వీటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మండలాల వారీగా బోయినపల్లి 2, ఇల్లంతకుంట 5, గంభీరావుపేట 5, ముస్తాబాద్ 6, రుద్రంగి 1, తంగళ్లపల్లి 3, వీర్నపల్లి 2, వేములవాడ రూరల్ 2, ఎల్లారెడ్డిపేటలో 1 దరఖాస్తు అందాయి. చందుర్తి, కోనరావుపేట, వేములవాడ అర్బన్ మండలాల్లో ఒక్క దరఖాస్తు కూడా రాలేదు.జిల్లా, ఆర్డీఓ, మండల కార్యాలయాల్లో కలిపి మొత్తం 102 దరఖాస్తులు స్వీకరించారు.



భీమేశ్వరుడి సన్నిధిలో భక్తజన సందడి



దీపావళి అనంతరం స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

బలగం టీవీ,వేములవాడ:

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి క్షేత్రం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. దీపావళి పండుగను పురస్కరించుకుని సొంతూళ్లకు చేరుకున్న ప్రజలు, పండుగ అనంతరం సోమవారం పవిత్రమైన రోజు కావడంతో పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు స్వామివారికి కోడె మొక్కులు, అభిషేకాలు, అన్నపూజలు, నిత్య కల్యాణం, చండీ హోమం, కుంకుమ పూజలు, గండాదీపంలో నూనె సమర్పణ, సత్యనారాయణ స్వామి వ్రతాలు, లింగార్చన పలు పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

భక్తులకు ఉదయం నుంచే ఉచిత పులిహోర ప్రసాదం

భీమేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం సోమవారం నుంచి ఉదయం వేళల్లో ఉచిత పులిహోర ప్రసాద వితరణను ఆలయ ఈవో రమాదేవి ప్రారంభించారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారికి నిర్వహించే అన్నపూజ అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందిస్తున్న విషయం తెలిసిందే. దీనికి అదనంగా ఉదయం వేళల్లోనూ పులిహోర ప్రసాదం అందుబాటులోకి తీసుకువచ్చారు.

ఆలయ ప్రాంగణంలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఈవో రమాదేవి స్వయంగా పరిశీలించారు. దీపాల విక్రయ కేంద్రం వద్ద భక్తులను కలిసి ప్రమిదల ధరలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణయించిన రూ.40 ధరకే ప్రమిదలను విక్రయించాలని, భక్తులపై అదనపు భారం మోపవద్దని కాంట్రాక్టర్‌కు స్పష్టం చేశారు. క్యూలైన్ల నిర్వహణ, ఇతర వసతులపై అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు నూగురి నరేందర్, ఎస్‌పీఎఫ్ సిబ్బంది, హోంగార్డులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతు మహాసభలను విజయవంతం చేయాలి

-నల్లగొండలో ఈ నెల 15న 36వ జాతీయ రైతు మహాసభలు

బలగం టీవీ, వేములవాడ:

నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 15న నిర్వహించనున్న అఖిల భారత 36వ జాతీయ రైతు మహాసభలను విజయవంతం చేయాలని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు.వేములవాడ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న జాతీయ రైతు మహాసభలకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. రైతాంగ సమస్యలపై జరిగే ఈ మహాసభల్లో రైతులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు రామంచ అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమటి ఎల్లారెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, కడారి శివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుడుకల గిరిబాబు, రోమాల రవి, నాయకులు మామిళ్ల పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేటలో
బుద్ధుని ఏకశిల విగ్రహావిష్కరణ...



బలగం టీవీ,గంభీరావుపేట:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని జై భీమ్ చౌరస్తాలో బుద్ధ దీపావళి పండుగను పురస్కరించుకొని బుద్ధుని ఏకశిల విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నర్స గౌడ్ చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. బుద్ధుని బోధనలు సమాజానికి మార్గదర్శకమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు.విగ్రహ దాత దోసల విజయకుమార్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు యాదగిరి, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు బుర్కా గోపాల్, ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉత్తం విజయకుమార్, మాల ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి బండ చంద్రశేఖర్ రాజు, మండల అధ్యక్షుడు ఎడబోయిన రాజు, జిల్లా బాధ్యులు మల్యాల రాజ్‌వీర్ రెడ్డి, దోసల ఉపేందర్, టేకుమల్ల బాలయ్య, బిట్ల శివ, దోసల శ్రీనివాస్, తుమ్మల మల్లయ్య, దోసల రామచంద్రం, నల్ల రాజకుమార్, బొంబాయి మల్లేశం, దోసల శంకర్, గాదం శ్రీనివాస్, బండ రమేష్, కడారి సత్యం తదితరులు పాల్గొన్నారు.

సాగుకు ఎగువ మానేరు నీటిని విడుదల చేయాలి

-నర్మాల మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు



బలగం టీవీ,గంభీరావుపేట:

ఎగువ మానేరు జలాశయం నుంచి యాసంగి పంటల సాగు కోసం వెంటనే నీటిని విడుదల చేయాలని నర్మాల మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు సోమవారం పత్రిక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు మాట్లాడుతూ డిసెంబర్ 15 వరకు సాగునీరు అందిస్తే గంభీరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాల్లో సుమారు 17 వేల ఎకరాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ఎగువ మానేరు జలాశయం పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 2 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 1.75 టీఎంసీల నీరు అందుబాటులో ఉందన్నారు. మల్లన్నసాగర్‌లో 12 టీఎంసీల నీరు నిల్వ ఉన్నందున అక్కడి నుంచి అర టీఎంసీ నీటిని ఎగువ మానేరుకు విడుదల చేస్తే ఆయకట్టు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో పంటల విరామం ప్రకటించలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేసిన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి డిసెంబర్ 15 వరకు ఎగువ మానేరు ద్వారా సాగునీరు అందించాలని కోరారు. ఈ మూడు మండలాల రైతులు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని, నీటి విడుదలలో జాప్యం జరిగితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే గంభీరావుపేట మండలంలో సాధారణ వర్షపాతం కంటే 40 శాతం తక్కువ వర్షాలు నమోదైనందున మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి సాగునీటిని విడుదల చేయకపోతే ఆయకట్టు రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.



ఎల్లారెడ్డిపేటలో ఆధ్యాత్మిక కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ

-ఈ నెల 11న చంద్రంపేటలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమం

బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట:

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి ఐపీసీ చర్చిలో సోమవారం ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పాస్టర్లు, క్రైస్తవ సంఘ నాయకులు, సేవకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పాస్టర్ ప్రసాద్ మాట్లాడుతూ క్రైస్తవ విశ్వాసాన్ని బలోపేతం చేయడం, దేవుని వాక్య సందేశాన్ని ప్రజలకు చేరవేయడం, క్రైస్తవ సేవకులను ప్రోత్సహించడం, సంఘాల మధ్య ఐక్యతను పెంపొందించడం లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 11వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు చంద్రంపేటలోని హెబ్రోన్ గాస్పెల్ చర్చిలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వాక్యోపదేశకులుగా పాస్టర్ టి. జఫన్యా శాస్త్రి, పాస్టర్ యేసుదాసు ముఖ్య ప్రసంగాలు చేయనున్నట్లు పేర్కొన్నారు.క్రైస్తవ విశ్వాసులు, పాస్టర్లు, సంఘ పెద్దలు, దేవుని సేవకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.పాస్టర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు క్రైస్తవ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం, ఐక్యత, విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు క్రీస్తుదాస్, ప్రధాన కార్యదర్శి కులేరి దీప్తి కుమార్, పాస్టర్లు ప్రేమ్ కుమార్, ఏసుదాస్, దేవరాజ్, జోసెఫ్, గిద్యోను, దేవయ్య, జాన్, జిల్లా ప్రచార విభాగం సమన్వయకర్త కులేరి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మహిళ వార్డు మెంబర్‌పై దాడి..

దంపతులపై కేసు నమోదు..

- ఎన్నికల కక్షతో ఇంట్లోకి చొరబడి దూషించి, దాడికి పాల్పడినట్లు ఫిర్యాదు..

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:

గతంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల కక్షతో వార్డు మెంబర్‌పై దాడికి పాల్పడిన ఘటనలో ఇద్దరిపై ఎల్లారెడ్డిపేట పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. కిష్టు నాయక్ తండాకు చెందిన బానోతు అరుణ (30), భర్త రాజేందర్, గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో వార్డు మెంబర్ పదవికి పోటీ చేసి విజయం సాధించారు. అదే ఎన్నికల్లో పోటీ చేసిన మాలోతు నిర్మల ఓటమి చెందారు. అప్పటి నుంచి మాలోతు నిర్మల, ఆమె భర్త హనుమంతు తనపై కక్ష పెంచుకుని మానసికంగా వేధిస్తున్నారని అరుణ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో 08-11-2026న సాయంత్రం సుమారు 4:50 గంటల సమయంలో మాలోతు నిర్మల, ఆమె భర్త హనుమంతు తన ఇంటి ప్రాంగణంలోకి అక్రమంగా ప్రవేశించి, అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా చేతులతో దాడి చేశారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె. చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

కుక్క స్వైరవిహారంతో సర్పంచ్ సహా 8 మందికి తీవ్ర గాయాలు!

చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో పిచ్చి కుక్క బీభత్సం

గ్రామస్తులను కాపాడబోయి తీవ్రంగా గాయపడిన సర్పంచ్ అల్లెపు సంపత్

108 వాహనంలో క్షతగాత్రులను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

బలగం టీవీ, కరీంనగర్:

చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామంలో కుక్క తీవ్రంగా స్వైరవిహారం చేయడంతో సర్పంచ్‌తో పాటు ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామంలోని పలువురిపై విచక్షణారహితంగా దాడి చేసిన ఆ కుక్క స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది.

స్థానికుల కథనం ప్రకారం.. రేకొండ గ్రామంలో రోడ్డుపై వెళ్తున్న పలువురిపై ఒక కుక్క □□□□□□ దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ అల్లెపు సంపత్ వెంటనే స్పందించి, ఆ కుక్కను బంధించేందుకు లేదా తరిమికొట్టేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో కుక్క సర్పంచ్ అల్లెపు సంపత్‌పై కూడా విరుచుకుపడి తీవ్రంగా గాయపరిచింది.

గాయపడిన క్షతగాత్రులు:

ఈ ఘటనలో సర్పంచ్ అల్లెపు సంపత్‌తో పాటు దుద్దేల రాజమ్మ, దుద్దేల బూదమ్మ, మోర లచ్చవ్వ, మోర మధు, గంద సహర్ష్‌తో పాటు మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

గ్రామస్తుల సమాచారం మేరకు వెంటనే స్పందించిన 108 అత్యవసర సిబ్బంది.. గాయపడిన వారందరినీ మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్‌లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం క్షతగాత్రులకు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

గ్రామంలో విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కల బెడదతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతకాల్సి వస్తోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, వీధికుక్కల బెడద నుంచి రక్షించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



పండుగ వేళ కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

తండ్రి, ఏడేళ్ల కుమార్తె దుర్మరణం!

హైదరాబాద్ నుంచి కొండాపూర్ వస్తుండగా హుస్నాబాద్ సమీపంలో ట్రాక్టర్‌ను ఢీకొట్టిన కారు

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు

బలగం టీవీ, హుస్నాబాద్/చిగురుమామిడి:

దీపావళి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకునేందుకు హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి బయలుదేరిన ఒకే కుటుంబానికి చెందిన వారిని రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు కబళించింది. తండ్రి, ఏడేళ్ల చిన్నారి కూతురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, భార్య మరియు కుమారుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిపాలయ్యారు. పండుగ వేళ జరిగిన ఈ విషాద ఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో తీవ్ర శోకాన్ని నింపింది.

గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్ గ్రామానికి చెందిన పైడిపల్లి శ్రీకాంత్ (35) తన భార్య స్వాతి, కుమార్తె మహన్వి (మహిరి) (7), కుమారుడు శ్రీహాన్‌లతో కలిసి దీపావళి సందర్భంగా హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి కారులో బయలుదేరారు. ఈ క్రమంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ సమీపంలోని పందిళ్ల శివారులోకి రాగానే వీరి కారు ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టింది.

ఘటనా స్థలంలోనే విగతజీవులుగా..

ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన కారు డ్రైవ్ చేస్తున్న శ్రీకాంత్‌తో పాటు ఆయన ఏడేళ్ల గారాలపట్టి మహన్వి అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. కారులో ఉన్న భార్య స్వాతి, కుమారుడు శ్రీహాన్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన భార్యాపిల్లలను మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

స్వగ్రామానికి వస్తున్న కుటుంబంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో కొండాపూర్ గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాద సమాచారం తెలుసుకున్న కొండాపూర్ గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్, ఉపసర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

ప్రముఖుల సంతాపం:

రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన తండ్రికూతురు మృతి చెందడం పట్ల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆయన, గాయపడిన వారికి కరీంనగర్‌లో మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

అలాగే హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డిలు తీవ్ర సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, పండుగ వేళ ఇలాంటి ప్రమాదం జరగడం విచారకరమని పేర్కొన్నారు.

స్మశానవాటికకు దారేది..

- అధికారులకు కనిపించని సమస్య..

-అంత్యక్రియలకు వెళ్లాలంటే కాలువ దాటాల్సిందే..

-సంజీవయ్యనగర్ దళితుల సమస్యపై స్పందించరా..?

బలగం టీవీ, సిరిసిల్ల :

కనీసం అంత్యక్రియలు నిర్వహించేందుకు స్మశానవాటికకు వెళ్లాలన్నా దారి లేని దుస్థితి సిరిసిల్ల పట్టణంలోని సంజీవయ్యనగర్ దళిత కాలనీలో నెలకొంది. స్మశానవాటికకు చేరుకోవాలంటే కొత్త చెరువుకు సంబంధించిన మత్తడి కాలువను దాటి వెళ్లాల్సి వస్తోందని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్మశానవాటికకు ప్రత్యేకంగా రహదారి నిర్మించాలని కోరుతూ పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు మున్సిపల్ కమిషనర్‌కు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొంటున్నారు.

అంత్యక్రియల సమయంలో మృతదేహాలను కాలువ దాటించి స్మశానవాటికకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. దళిత కాలనీ కావడంతో తమ సమస్యను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారా అని ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి సంజీవయ్యనగర్ స్మశానవాటికకు శాశ్వత రహదారి నిర్మించాలని, తమకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.





జాతీయ బీసీ సంక్షేమ సంఘం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మ్యాకల పర్శరాములు



బలగం టీవీ, హైదరాబాద్:

జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మ్యాకల పర్శరాములు ఎన్నికయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు.

ఈ సందర్భంగా మ్యాకల పర్శరాములు మాట్లాడుతూ.. తనకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించేందుకు సహకరించిన జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యగా అరుణ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

అనంతరం ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంఘాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ కమిటీలను ఏర్పాటు చేసి, బీసీలను సంఘటితం చేయాలని సూచించారు. బీసీల హక్కులు, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యం సాధన కోసం ప్రతి ఒక్కరూ చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

అలాగే త్వరలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించి బీసీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, బీసీలను మరింత చైతన్యవంతులను చేస్తామని ఆర్. కృష్ణయ్య వెల్లడించారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాకల పర్శరాములు మాట్లాడుతూ బీసీల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సంఘాన్ని విస్తరించి, బీసీల ఐక్యత కోసం తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి మనోజ్ గౌడ్, కరీంనగర్ జిల్లా యువజన అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్, ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఈర్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గృహ ప్రవేశాలు పూర్తయినా బిల్లులు చెల్లించరా?:

బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి ధ్వజం!

బలగం టీవీ, జగిత్యాల/సారంగాపూర్:

ఇళ్లు నిర్మించుకుని గృహ ప్రవేశాలు పూర్తి చేసినప్పటికీ నిరుపేదలకు ఫైనల్ బిల్లులు చెల్లించకపోవడంపై బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒకవైపు దీపావళి సంబరాలు జరుపుకోవాలని చెప్తున్న ప్రభుత్వం, నిరుపేదల ఇళ్ల ఫైనల్ బిల్లులు నిలిపివేసి వారి ఇళ్లలో చీకట్లు నింపడం సరికాదని విమర్శించారు.

సారంగాపూర్ మండలంలోని రేచపల్లి, బట్టపల్లి, లక్ష్మిదేవిపల్లి తదితర గ్రామాల్లో సోమవారం (నవంబర్ 9) జీవన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పలువురు బాధిత కుటుంబాలను నేరుగా కలిసి పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పండుగ వేళ బిల్లులు ఆపడం దారుణం:

అనంతరం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. "ప్రస్తుత కాలంలో ఒక సాధారణ ఇల్లు కట్టుకోవాలంటే కనీసం ₹15 లక్షల వరకు ఖర్చవుతోంది. ప్రభుత్వం ఇస్తామన్న ₹5 లక్షల సాయం కూడా హూర్తిస్థాయిలో ఇవ్వకుండా సగం బిల్లుల వద్దే ఆపేయడం దారుణం. పండుగ పూట ఇళ్లలో దీపాలు వెలిగించుకోవాలని ప్రకటనలు ఇస్తున్న ప్రభుత్వం, ఈ ఫైనల్ బిల్లులు ఎప్పుడు ఇస్తుందో చెప్పడం లేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణమే బకాయి పడిన ఫైనల్ బిల్లులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ పర్యటన కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు మరియు బాధిత కుటుంబాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మత్స్యకార సొసైటీలకే నేరుగా చేపపిల్లల కొనుగోలు నిధులు ఇవ్వాలి

నవంబర్ వచ్చినా చేపపిల్లల పంపిణీ చేపట్టకపోవడంపై బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి మండిపాటు

బలగం టీవీ, జగిత్యాల:

మత్స్యకార సహకార సొసైటీలకు ప్రభుత్వం నేరుగా చేపపిల్లలు (చేపనారు) కొనుగోలు చేసుకునేందుకు అవసరమైన నిధులను విడుదల చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసంలో సోమవారం మత్స్యకార సోదరులు జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధారణంగా జూన్, జులై నెలల్లోనే చెరువుల్లో చేపపిల్లలను వదిలితే పెంచడానికి అనుకూలంగా ఉంటుందని, కానీ నవంబర్ నెల వచ్చినా ప్రభుత్వం పంపిణీ చేయకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం నేరుగా నిధులు అందిస్తే మత్స్యకార సొసైటీలే చెరువుల విస్తీర్ణానికి అనుగుణంగా చేపపిల్లలను కొనుగోలు చేసుకుంటాయని సూచించారు.

కాళేశ్వరం నీటిని వినియోగంలోకి తేవాలి:

కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ కోణంలో కాకుండా రైతులు, మత్స్యకారుల ప్రయోజనాల కోసం తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని జీవన్‌రెడ్డి కోరారు.

మేడిగడ్డ పునరుద్ధరణ: మేడిగడ్డ బ్యారేజీకి శాశ్వత మరమ్మతులు చేస్తూనే, తాత్కాలికంగా నీటిని నిల్వ చేసేందుకు కన్నెపల్లి పంప్‌హౌస్ దిగువన కాఫర్ డ్యామ్ నిర్మించి నీటిని ఎగువకు ఎత్తిపోసే అవకాశాలను పరిశీలించాలి.

అన్నారం, సుందిళ్ల: అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు వినియోగానికి అనుకూలంగా ఉన్నాయని నిపుణులు తేల్చినందున వాటి నుంచి నీటిని ఎత్తిపోసి రైతాంగానికి సాగునీరు, హైదరాబాద్‌కు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.



ఎస్ఆర్ఎస్పీ నీళ్లు: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (SRSP) లోని నీటిని డిసెంబర్‌లో విడుదల చేసి చెరువులు, కుంటలను నింపితే భూగర్భ జలాలు పెరిగి రైతులతో పాటు మత్స్యకారులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.రైతులు మొక్కజొన్న, ఆముదం, సోయాబీన్ వంటి ఆరుతడి పంటలు సాగు చేసుకునేలా ప్రోత్సహించాలని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వెంటనే రైతులకు డ్రిప్ పరికరాలు అందించే విధానం తీసుకురావాలని కోరారు. గతంలో చేపట్టిన 'మిషన్ కాకతీయ' తరహాలోనే చెరువులు, కుంటల పూడికతీత పనులను తిరిగి ప్రారంభించి చెరువులను పరిరక్షించాలని స్పష్టం చేశారు. అలాగే జగిత్యాల పట్టణ తాగునీటి సమస్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

60 ఏళ్ల తర్వాత కొండగట్టులో 'చందనోత్సవ మహా సంప్రోక్షణ'

ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం!

ఆగమశాస్త్ర ప్రకారం మూలవిరాట్‌పై చందనం తొలగింపు, ప్రత్యేక యాత్రలు మరియు మహా సంప్రోక్షణ సన్నాహాలు

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు చందనోత్సవ ఆహ్వాన పత్రికను అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం

బలగం టీవీ, జగిత్యాల/కొండగట్టు:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ అంజనాదేవి సమేత ఆంజనేయస్వామి ఆలయంలో సుదీర్ఘ 60 సంవత్సరాల అనంతరం అత్యంత వైభవంగా నిర్వహించనున్న 'చందనోత్సవ మహా సంప్రోక్షణ' కార్యక్రమాలకు సన్నాహాలు ముమ్మరమవుతున్నాయి. ఆగమశాస్త్ర సంప్రదాయాల ప్రకారం స్వామివారి మూలవిరాట్‌పై శతాబ్దాలుగా పేరుకుపోయిన చందనాన్ని తొలగించి, ప్రత్యేక పూజలు, యాగాలు మరియు మహా సంప్రోక్షణను ఆలయ అర్చకులు నిర్వహించనున్నారు.

ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమానికి సంబంధించిన అధికారిక వాల్ పోస్టర్‌ను చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆహ్వానం:

పోస్టర్ ఆవిష్కరణ అనంతరం, హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మర్యాదపూర్వకంగా కలిశారు. కొండగట్టు ఆలయంలో 60 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఈ చారిత్రాత్మక చందనోత్సవ మహా సంప్రోక్షణ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.

భక్తుల సౌకర్యార్థం బ్యాటరీ వాహనం ప్రారంభం:

ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసే వృద్ధులు, దివ్యాంగ భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. గుట్ట దిగువ భాగం నుంచి కొండపైనున్న ఆలయం వరకు ఉచితంగా ప్రయాణించేందుకు వీలుగా నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాటరీ వాహనాన్ని (Battery Vehicle) ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ వాహనం ద్వారా వయోవృద్ధులు, వికలాంగులు ఎటువంటి శ్రమ లేకుండా స్వామివారిని దర్శించుకోవచ్చని తెలిపారు.

60 సంవత్సరాల తర్వాత నిర్వహిస్తున్న ఈ అత్యంత అరుదైన ఆధ్యాత్మిక ఘట్టాన్ని విజయవంతం చేసేందుకు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) అంజనారెడ్డి, వేద పండితులు, అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి తాగునీరు, దర్శనం ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆదిరెడ్డి, ఆలయ ఈవో అంజనారెడ్డి, మల్యాల మరియు కొడిమ్యాల మండలాల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



డిసెంబర్ 11 నుంచి
తెలంగాణ వేదికగా 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్

2026': షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ!
తెలంగాణ చరిత్రలోనే తొలిసారిగా ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు ఆతిథ్యం
హైదరాబాద్‌తో పాటు మరో 5 నగరాల్లో 27 ప్రధాన క్రీడలు, ఒక ప్రచార క్రీడ (సెయిలింగ్)
పోటీలు
పోటీల్లో పాల్గొననున్న 6000 మంది అథ్లెట్లు, 1800 మంది సపోర్ట్ స్టాఫ్

బలగం టీవీ, క్రీడా విభాగం:

తెలంగాణ రాష్ట్రం మరో ప్రతిష్టాత్మక క్రీడా రంగానికి సిద్ధమవుతోంది. 8వ ఎడిషన్ 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్ (KIYG) 2026' అధికారిక షెడ్యూల్‌ను కేంద్ర యూత్ అఫైర్స్, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ సోమవారం (నవంబర్ 09) న్యూఢిల్లీలో ప్రకటించారు.

తెలంగాణ తొలిసారిగా ఆతిథ్యమిస్తున్న ఈ బృహత్తర క్రీడోత్సవం ఈ ఏడాది డిసెంబర్ 11 నుండి 22 వరకు 12 రోజుల పాటు ఎంతో అంగరంగ వైభవంగా జరగనుంది. జపాన్‌లో జరిగే ఆసియా గేమ్స్ తర్వాత దేశంలో వర్ధమాన క్రీడాకారులకు తమ ప్రతిభను చాటుకోవడానికి ఇది ఒక గొప్ప వేదిక కానుందని మంత్రి పేర్కొన్నారు.

హైదరాబాద్ మరియు జిల్లాల్లో పోటీల వివరాలు:

ఈ క్రీడా సంబరంలో మొత్తం 27 పతక క్రీడలతో పాటు 'సెయిలింగ్' (Sailing) క్రీడను తొలిసారిగా ప్రచార క్రీడగా (Demonstration Sport) ప్రవేశపెడుతుండగా, 'సాఫ్ట్‌బాల్' (Softball) పోటీలు మొదటిసారి క్రీడా విభాగంలో చేరాయి.



హైదరాబాద్ (22 మెడల్ స్పోర్ట్స్): బషీర్‌బాగ్‌లోని లాల్ బహుదూర్ (LB) స్టేడియం కాంప్లెక్స్ మరియు గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు ప్రధాన వేదికలుగా 22 పతక పోటీలను నిర్వహిస్తాయి.

ఖమ్మం: ఆర్చరీ (విలువిద్య) పోటీలు.
హన్మకొండ: అథ్లెటిక్స్ పోటీలు.
కరీంనగర్: జూడో పోటీలు.
నిజామాబాద్: టేబుల్ టెన్నిస్ పోటీలు.
మహబూబ్‌నగర్: కబడ్డీ పోటీలు.

27 ప్రధాన క్రీడల జాబితా:

ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, సైక్లింగ్, ఫెన్సింగ్, ఫుట్‌బాల్, గట్కా, జిమ్నాస్టిక్స్, హాకీ, జూడో, కబడ్డీ, కలరిపయట్టు, ఖో-ఖో, మల్లఖాంబ్, రోయింగ్, షూటింగ్, స్విమ్మింగ్, సాఫ్ట్‌బాల్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, థాంగ్ టా, వాలీబాల్, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్ మరియు యోగాసనాలు.

గత ఎడిషన్ ఛాంపియన్ మహారాష్ట్ర:

బీహార్ వేదికగా జరిగిన గత ఎడిషన్‌లో మహారాష్ట్ర 58 స్వర్ణాలు, 47 రజతాలు, 53 కాంస్య పతకాలతో అగ్రస్థానంలో నిలిచి హ్యాట్రిక్ టైటిల్‌తో డిఫెండింగ్ ఛాంపియన్‌గా నిలిచింది. హర్యానా రెండో స్థానంలో, రాజస్థాన్ మూడో స్థానంలో నిలిచాయి. తెలంగాణ వేదికగా జరిగే ఈ ఎడిషన్‌లో కొత్త జాతీయ రికార్డులు నమోదు కావడం సహా మన స్థానిక క్రీడాకారులు పతకాల వేటలో ముందుంటారని రంగాలు సిద్ధం చేస్తున్నారు.



భారత మహిళల క్రికెట్ జట్టు పూర్తి స్థాయి కెప్టెన్‌గా స్మృతి మంధాన

సౌతాఫ్రికా పర్యటనకు బీసీసీఐ జట్ల ప్రకటన!
మూడు ఫార్మాట్లలోనూ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించిన భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన
డిసెంబర్ 9 నుంచి 30 వరకు సౌతాఫ్రికాలో ఏకైక టెస్టు, 3 వన్డేలు, 3 టీ20ల సిరీస్
మూడు జట్లలోనూ చోటు దక్కించుకున్న తెలుగు తేజం శ్రీ చరణి; జెమీమా రోడ్రిగ్స్ రీఎంట్రీ

బలగం టీవీ, క్రీడా విభాగం:

మహిళల క్రికెట్‌లో నూతన శకం ప్రారంభమైంది. భారత మహిళల క్రికెట్ టీమ్ పూర్తి స్థాయి సారథిగా స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన బాధ్యతలు స్వీకరించారు. దశాబ్దకాలం పాటు కెప్టెన్‌గా సేవలు అందించిన హర్మన్‌ప్రీత్ కౌర్ ఇటీవల బాధ్యతల నుంచి తప్పుకోవడంతో, ఇప్పటికే వన్డే, టీ20 కెప్టెన్‌గా ఉన్న మంధానను సౌతాఫ్రికాతో జరిగే ఏకైక టెస్టుకు కూడా కెప్టెన్‌గా బీసీసీఐ సోమవారం ఎంపిక చేసింది. దీంతో ఆమె మూడు ఫార్మాట్లలోనూ భారత జట్టుకు పూర్తి స్థాయి సారథిగా నిలిచారు.

డిసెంబర్ 9 నుంచి 30 వరకు సాగే ఈ సుదీర్ఘ సౌతాఫ్రికా పర్యటనలో భారత్ ఏకైక టెస్ట్‌తో పాటు మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్ ఆడనుంది. ఈ మూడు సిరీస్‌ల కోసం బీసీసీఐ మూడు వేర్వేరు జట్లను ప్రకటించింది.

జెమీమా రీఎంట్రీ & శ్రీ చరణి మెరుపులు:

గాయం కారణంగా ఆసియా కప్‌తో పాటు జింబాబ్వే సిరీస్‌కు దూరమైన జెమీమా రోడ్రిగ్స్ తిరిగి జట్టులోకి రాగా, టెస్ట్, వన్డే ఫార్మాట్లలో దీప్తి శర్మ వైస్ కెప్టెన్‌గా, టీ20లలో షెఫాలీ వర్మ డిప్యూటీగా ఎంపికయ్యారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన శ్రీ చరణి మూడూ జట్లలోనూ తన స్థానాన్ని నిలబెట్టుకోవడ విశేషం. అలాగే జింటిమణి కలితా తొలిసారి టెస్టు జట్టులోకి పిలుపు అందుకుంది.

సౌతాఫ్రికా పర్యటన షెడ్యూల్ (డిసెంబర్ 2026):
డిసెంబర్ 09: ఏకైక టెస్ట్ మ్యాచ్ (గెబెర్హా)
డిసెంబర్ 16: తొలి వన్డే (పార్ల్)
డిసెంబర్ 19: రెండో వన్డే (కేప్ టౌన్)
డిసెంబర్ 22: మూడో వన్డే (బ్లూమ్‌ఫాంటెన్)
డిసెంబర్ 26: తొలి టీ20 (బెనోని)
డిసెంబర్ 29: రెండో టీ20 (పోట్చెఫ్‌స్రూమ్)
డిసెంబర్ 30: మూడో టీ20 (పోట్చెఫ్‌స్రూమ్)

ఎంపికైన భారత మహిళా జట్లు వివరాలు:

టెస్ట్ టీమ్: స్మృతి మంధాన (కెప్టెన్), షెఫాలీ వర్మ, ప్రతికా రావల్, హర్మన్‌ప్రీత్ కౌర్, జెమిమా రోడ్రిగ్స్, హర్లీన్ డియోల్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యస్తికా భాటియా (వికెట్ కీపర్), దీప్తి శర్మ (వైస్ కెప్టెన్), శ్రీ చరణి, స్నేహ్ రాణా, క్రాంతి గౌడ్, నందిని శర్మ, జింటిమణి కలిత, సాయాలి సత్ఘరే.

వన్డే టీమ్: స్మృతి మంధాన (కెప్టెన్), షెఫాలీ వర్మ, ప్రతికా రావల్, హర్మన్‌ప్రీత్ కౌర్, జెమిమా రోడ్రిగ్స్, హర్లీన్ డియోల్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యస్తికా భాటియా (వికెట్ కీపర్), దీప్తి శర్మ (వైస్ కెప్టెన్), శ్రీ చరణి, వైష్ణవి శర్మ, క్రాంతి గౌడ్, నందిని శర్మ, జింటిమణి కలిత, సాయాలి సత్ఘరే.

టీ20 టీమ్: స్మృతి మంధాన (కెప్టెన్), షెఫాలీ వర్మ (వైస్ కెప్టెన్), జెమిమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్, నికీ ప్రసాద్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), జి. కమలిని (వికెట్ కీపర్), అనుష్క శర్మ, దీప్తి శర్మ, శ్రీ చరణి, ప్రేమా రావత్, అమన్‌జోత్ కౌర్, క్రాంతి గౌడ్, నందిని శర్మ, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతి రెడ్డి, సాయాలి సత్ఘరే.

నేడే భారత్ vs న్యూజిలాండ్ 3వ వన్డే



సిరీస్ క్లీన్‌స్వీప్‌పై గిల్ సేన దృష్టి..
రోహిత్ శర్మ ఫామ్‌పై ఉత్కంఠ!
హామిల్టన్ వేదికగా వన్డే
2-0తో తిరుగులేని ఆధిక్యంలో టీమిండియా
వాతావరణం ప్రతికూలంగా ఉండే అవకాశం; పేసర్లకు అనుకూలించనున్న సెడన్ పార్క్ పిచ్

బలగం టీవీ, క్రీడా విభాగం:

న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సొంతం చేసుకునేందుకు భారత క్రికెట్ జట్టు సిద్ధమైంది. మంగళవారం (నవంబర్ 10) హామిల్టన్‌లోని ప్రసిద్ధ సెడన్ పార్క్ మైదానంలో ఇరు జట్ల మధ్య మూడో వన్డే మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే తొలి రెండు వన్డేల్లో ఘనవిజయం సాధించి 2-0 ఆధిక్యంలో ఉన్న టీమిండియా, ఈ మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్ సొంతం చేసుకోవాలని పట్టుదలతో ఉంది.

మరోవైపు సొంతగడ్డపై వరుస ఓటములతో సతమతమవుతున్న న్యూజిలాండ్ జట్టుకు ఇది చావో రేవో లాంటి మ్యాచ్. సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే కివీస్ తప్పక గెలవాల్సిందే.

రోహిత్ శర్మ ఫామ్‌పైనే అందరి చూపు:

జట్టు సిరీస్ గెలిచే దిశగా సాగుతున్నప్పటికీ, దిగ్గజ ఓపెనర్ రోహిత్ శర్మ ఫామ్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ సిరీస్‌లోని తొలి రెండు మ్యాచ్‌ల్లో రోహిత్ (0, 23) తక్కువ పరుగులకే వెనుదిరిగాడు. న్యూజిలాండ్ పేస్ బౌలింగ్‌కు అనుకూలిస్తున్న కండిషన్లలో రోహిత్ శర్మ భారీ ఇన్నింగ్స్ ఆడి విమర్శకులకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

మరోవైపు విరాట్ కోహ్లీ అద్భుతమైన ఫామ్‌లో ఉండటం జట్టుకు పెద్ద ఊరట. ఇక కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా ఈ మ్యాచ్‌పై ప్రత్యేక దృష్టి సారించాడు. రాబోయే వెల్లింగ్టన్ టెస్ట్ మ్యాచ్ కోసం ప్రిపేర్ అయ్యేందుకు గిల్ చివరి రెండు వన్డేలకు దూరం కానున్నాడు. దీంతో ఈ మ్యాచ్‌లో జట్టును గెలిపించి సిరీస్ అందించడమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాడు. (చివరి రెండు వన్డేలకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు).

పిచ్ మరియు వాతావరణం:

సెడన్ పార్క్‌లో జరిగే ఈ మ్యాచ్‌కు కూడా వర్షం అంతరాయం కలిగించే అవకాశాలు ఉన్నాయి. చల్లటి గాలులు, తేమతో కూడిన వాతావరణం వల్ల పిచ్ పూర్తిగా పేస్ బౌలర్లకు స్వర్గధామంగా మారనుంది. ఇప్పటికే భారత యువ పేసర్లు గుర్నూర్ బ్రార్, అన్షుల్ కాంబోజ్, ఆకిబ్ నబీ, అర్ష్‌దీప్ సింగ్‌లు కివీస్ బ్యాటర్లను వణికిస్తుండగా, ఈ పిచ్‌పై వారు మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది.

జట్ల అంచనా వివరాలు:

భారత్: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్, నమన్ ధీర్, అన్షుల్ కాంబోజ్, ఆకిబ్ నబీ, గుర్నూర్ బ్రార్, అర్ష్‌దీప్ సింగ్.

న్యూజిలాండ్: మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), మైఖేల్ బ్రేస్‌వెల్, క్రిస్టియన్ క్లార్క్, జాకబ్ డఫీ, మ్యాట్ ఫిషర్, కైల్ జెమీసన్, నిక్ కెల్లీ, టామ్ లాథమ్ (వికెట్ కీపర్), డారిల్ మిచెల్, హెన్రీ నికోల్స్, గ్లెన్ ఫిలిప్స్, టిమ్ సీఫెర్ట్, విల్ యంగ్.

మ్యాచ్ ప్రారంభం: ఉదయం 7:30 గంటలకు (భారత కాలమానం ప్రకారం).

భారత 'A', 'B' జట్ల ప్రకటన

నేడే బెంగళూరులో ప్రారంభం!

బలగం టీవీ, క్రీడా విభాగం:

వచ్చే ఏడాది బంగ్లాదేశ్, నేపాల్ దేశాల వేదికగా జరిగే ప్రతిష్టాత్మక ICC U-19 మహిళల T20 ప్రపంచకప్ (ICC U-19 Women's T20 World Cup) కోసం భారత యువ జట్టును సిద్ధం చేసే లక్ష్యంతో, బెంగళూరులో జరిగే మహిళల T20 ముక్కోణపు సిరీస్ (T20 Tri-Series) కోసం భారత 'A', 'B' జట్లను బీసీసీఐ (BCCI) మహిళల సెలక్షన్ కమిటీ సోమవారం ప్రకటించింది[cite: 1].ఈ ముక్కోణపు సిరీస్‌లో మూడో జట్టుగా నేపాల్ పాల్గొననుంది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (BCCI Centre of Excellence) వేదికగా నేడు (మంగళవారం) నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నమెంట్‌లో 15 మంది చొప్పున సభ్యులున్న రెండు భారత జట్లు తలపడనున్నాయి

తొలి మ్యాచ్‌లో తలపడనున్న భారత 'A' vs 'B' జట్లు:

ఈ టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌లో నేడు భారత U-19 'A', 'B' జట్లు ఒకదానితో ఒకటి పోటీ పడనున్నాయి[cite: 1]. భారత U-19 'A' జట్టుకు వికెట్ కీపర్ భావిక అహిరే (Bhavika Ahire), 'B' జట్టుకు పేసర్ అనాది తగ్డే (Anaadi Tagde) కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు[cite: 1]. గురువారం జరగనున్న తదుపరి మ్యాచ్‌లో భారత U-19 'B' జట్టు నేపాల్‌తో తలపడనుంది[cite: 1].

ఎంపికైన భారత జట్ల వివరాలు:

భారత U-19 'A' జట్టు: భావిక అహిరే (కెప్టెన్/వికెట్ కీపర్), తనిష్క శర్మ, రియా భాటి, ఇరా జాదవ్ (వైస్ కెప్టెన్), నిధి మహతో, ఇప్సితా మోండల్, పూర్వ శివాచ్, మెహెక్ నర్వాసే, శాంభవి రాజ్‌పుత్ (వికెట్ కీపర్), మైత్రి మనియార్, జూలీ కుమారి, గౌరీ గోయల్, నంధన శ్రీధరన్, ప్రీతి కపూర్, గ్రిషా కటారియా

భారత U-19 'B' జట్టు: అనాది తగ్డే (కెప్టెన్), ఈశ్వరి అవసరే, రచితా హత్వార్ (వికెట్ కీపర్), దీయా యాదవ్, అర్చన, శ్రేయ ఎస్ చవాన్ (వికెట్ కీపర్), సమైరా రాఘవ్, కుమారి పాలక్, ఉమా కాశ్వి (వైస్ కెప్టెన్), అచ్చ పార్మర్, నిష్ట సోతి, విధి పార్మర్, వందిత కె రావు, అక్షర తివారీ, పాలక్ సింగ్

ఆరు సెంచరీలు, ఒక డబుల్ సెంచరీ..

కానీ ఫలితం మాత్రం డ్రా; 1500లకు పైగా పరుగులు!
జింబాబ్వే బ్యాటర్ క్రెయిగ్ ఇర్విన్ (206 □□టౌట్) కెరీర్‌లో తొలి డబుల్ సెంచరీ
అఫ్గానిస్థాన్ తరఫున రెహమత్ షా (173), రెహ్మానుల్లా (113) మెరుపు శతకాలు
రెండో ఇన్నింగ్స్‌లో జింబాబ్వే 523/5; మాధేవెరే (100 □□టౌట్)కు తొలి టెస్ట్ సెంచరీ

బలగం టీవీ, క్రీడా విభాగం:

అఫ్గానిస్థాన్, జింబాబ్వే జట్ల మధ్య షాజా వేదికగా జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ పరుగుల వరద పారించినప్పటికీ, చివరకు నీరసంగా డ్రాగా ముగిసింది. సోమవారం (నవంబర్ 09) ముగిసిన ఈ ఐదు రోజుల టెస్ట్‌లో మొత్తం 1500లకు పైగా పరుగులు నమోదు కాగా, పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారడంతో ఫలితం తేలలేదు.

మ్యాచ్‌లో మొత్తం ఆరు సెంచరీలు, ఒక డబుల్ సెంచరీ నమోదయ్యాయి. ఐదో రోజు ఆటలో జింబాబ్వే తమ రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేయకూడదని నిర్ణయించడంతో డ్రా అనివార్యమైంది.

జింబాబ్వే ఇన్నింగ్స్:

తొలి ఇన్నింగ్స్‌లో జింబాబ్వే 504 పరుగులు చేసింది. బ్రెండన్ టేలర్ (131), కెప్టెన్ బ్రయాన్ బెన్నెట్ (128) లు సెంచరీలు చేశారు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో జింబాబ్వే 523/5 భారీ స్కోరు సాధించింది. వెటరన్ బ్యాటర్ క్రెయిగ్ ఇర్విన్ (41 ఏళ్లు) అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ కెరీర్‌లో తొలి డబుల్ సెంచరీ (206 నాటౌట్) నమోదు చేశాడు. అతనికి తోడుగా ఆల్ రౌండర్ వెస్లీ మాధేవెరే (100 నాటౌట్) తన తొలి టెస్ట్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 208 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పారు.

అఫ్గానిస్థాన్ ప్రత్యుత్తరం:

అఫ్గానిస్థాన్ జట్టు కూడా ధీటుగా బదులిస్తూ తొలి ఇన్నింగ్స్‌లో 514 పరుగులు చేసింది. ఓపెనర్ సెడిఖుల్లా అటల్ (105), వన్ డౌన్ బ్యాటర్ రెహ్మానుల్లా (113), కెప్టెన్ మరియు నాలుగో నంబర్ బ్యాటర్ రెహమత్ షా (173) అద్భుతమైన శతకాలతో చెలరేగారు. కెప్టెన్ రెహమత్ షా మరియు జియా-ఉర్-రెహమాన్ లు ఎనిమిదో వికెట్‌కు 92 పరుగులు జోడించి అఫ్గాన్ జట్టుకు జాతీయ రికార్డ్ భాగస్వామ్యాన్ని అందించారు.

జింబాబ్వే ఇన్నింగ్స్‌లో బ్రెండన్ టేలర్ రెండో ఇన్నింగ్స్‌లోనూ (82) రాణించాడు. రెండు జట్ల బ్యాటర్లు పరుగుల వర్షం కురిపించడంతో ఈ మ్యాచ్ ప్రేక్షకులకు మంచి వినోదాన్ని అందించింది. సిరీస్‌లోని రెండో మరియు చివరి టెస్ట్ మ్యాచ్ వచ్చే శుక్రవారం (నవంబర్ 13) షాజాలోనే ప్రారంభం కానుంది.



వర్షార్పణమైన మూడో రోజు ఆట

రద్దయిన 3వ అనధికారిక టెస్ట్ మ్యాచ్!
లింకన్ వేదికగా సాగుతున్న చివరి మ్యాచ్‌లో మూడో రోజు ఒక్క బంతి కూడా పడకుండానే ఆట రద్దు
తొలి ఇన్నింగ్స్‌లో 464/5 డిక్లేర్ చేసిన భారత్; ఓపెనర్ యశస్వి జైస్వాల్ (102) వరుసగా రెండో శతకం

బలగం టీవీ, క్రీడా విభాగం:

భారత్ 'A', న్యూజిలాండ్ 'A' జట్ల మధ్య ఇక్కడి లింకన్ మైదానంలో జరుగుతున్న మూడో మరియు చివరి నాలుగు రోజుల అనధికారిక టెస్ట్ మ్యాచ్ మూడో రోజు ఆట వర్షం కారణంగా పూర్తిగా రద్దయింది. సోమవారం (నవంబర్ 09) రోజంతా ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో ఒక్క బంతి కూడా పడకుండానే అంపైర్లు మూడో రోజు ఆటను ముగిస్తున్నట్లు ప్రకటించారు.

రెండో రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 'A' జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 36 పరుగులు చేసింది.

భారత్ 'A' భారీ స్కోరు – యశస్వి జైస్వాల్ మెరుపు శతకం:

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత 'A' జట్టు తన తొలి ఇన్నింగ్స్‌ను 464/5 వద్ద డిక్లేర్ చేసింది. ఈ పర్యటనలో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న భారత యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ వరుసగా రెండో శతకంతో (102) విజృంభించాడు. అతనికి తోడుగా సాయి సుదర్శన్ (88), ధ్రువ్ జురెల్ (71), తిలక్ వర్మ (81 నాటౌట్), వాషింగ్టన్ సుందర్ (50 నాటౌట్) లు అద్భుతమైన అర్ధశతకాలతో రాణించి భారత్‌ను భారీ స్కోరు దిశగా నడిపారు.

బౌలర్లకు దక్కని ప్రాక్టీస్ సమయం:

న్యూజిలాండ్‌తో త్వరలో ప్రారంభం కానున్న ప్రధాన టెస్ట్ సిరీస్‌కు ముందు విశ్రాంతి ముగించుకుని పునరాగమనం చేస్తున్న భారత దిగ్గజ పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణలకు ఈ మ్యాచ్ ద్వారా మ్యాచ్-టైమ్ (ప్రాక్టీస్) లభించాల్సి ఉంది.

అయితే మూడో రోజు ఆట వర్షార్పణం కావడం వారి సన్నాహాలకు కాస్త విఘాతం కలిగిస్తోంది. రెండో రోజు సాయంత్రం బౌలింగ్‌కు దిగిన ప్రసిద్ధ్ కృష్ణ న్యూజిలాండ్ పడగొట్టిన 2 వికెట్లను తన ఖాతాలో వేసుకోగా, బుమ్రా వేసిన 6 ఓవర్లలో వికెట్లేమీ దక్కలేదు. సిరీస్‌లోని తొలి రెండు అనధికారిక టెస్టులు ఇప్పటికే డ్రాగా ముగిసిన సంగతి తెలిసిందే.



అర్జున్ రాజ్‌పుత్ సెంచరీ వృథా

భారత్‌పై 5 వికెట్ల తేడాతో పాకిస్థాన్ విజయం!
హమ్జా జహూర్ (100 నాటౌట్) అద్భుత శతకం

బలగం టీవీ, క్రీడా విభాగం:

ఒమన్ వేదికగా జరుగుతున్న అండర్-19 వన్డే ఆసియా కప్ టోర్నమెంట్‌లో ఆదివారం జరిగిన అత్యంత ఉత్కంఠభరితమైన గ్రూప్-ఎ మ్యాచ్‌లో భారత యువ జట్టుపై పాకిస్థాన్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. భారత బ్యాటర్ అర్జున్ రాజ్‌పుత్ (107) సూపర్ సెంచరీ చేసినప్పటికీ, పాక్ బ్యాటర్ హమ్జా జహూర్ (100 నాటౌట్) అజేయ శతకంతో జట్టును గెలిపించాడు.

జహూర్ అద్భుత పోరాటం:

209 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ ఆరంభంలోనే కష్టాల్లో పడింది. భారత స్పిన్నర్ మణాల్ చౌహాన్ (3/32) వరుస వికెట్లతో పాక్ ఇన్నింగ్స్‌ను దెబ్బతీశాడు. దీంతో 61 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పాక్ పీకల్లోతు కష్టాల్లో మునిగిపోయింది. ఈ దశలో హమ్జా జహూర్ (Hamza Zahoor), హస్నైన్ దార్ (Hasnain Dar) లు బాధ్యతాయుతంగా ఆడి జట్టును ఆదుకున్నారు.

వీరిద్దరూ 6వ వికెట్‌కు 107 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశారు. దార్ (38) ఔటైనా, జహూర్ నిలకడగా ఆడి సెంచరీ పూర్తి చేయడమే కాకుండా, మరో 10 బంతులు మిగిలి ఉండగానే పాక్‌ను విజేతగా నిలిపాడు. జహూర్ మొత్తం 100 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ విజయంతో పాకిస్థాన్ పాయింట్ల పట్టికలో 4 పాయింట్లతో అగ్రస్థానానికి చేరింది.

అర్జున్ రాజ్‌పుత్ ఒంటరి పోరాటం:

అంతకుముందు టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన భారత్, పాక్ బౌలర్ల దాటికి 42 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయింది. కెప్టెన్ లక్ష్మణ్ రాయ్‌చందానీ, ఆర్యావీర్ సెహ్వాగ్ (22), వి.కె. వినీత్, యశ్‌వర్ధన్ చౌహాన్‌లు తక్కువ పరుగులకే అవుటయ్యారు. ఈ దశలో అర్జున్ రాజ్‌పుత్ (Arjun Rajput) అద్భుత పోరాటం చేశాడు. వికెట్ కీపర్ అన్వయ్ ద్రవిడ్ (10) తో 44 పరుగులు, యష్‌వీర్ చౌహాన్ (11) తో 64 పరుగులు జోడించాడు. అర్జున్ 107 పరుగులతో భారీ శతకం చేసి భారత్‌ను 200 పరుగుల మార్కు దాటించాడు. చివర్లో కావ్య పటేల్ (23), ఇషాన్ సూద్ (2 నాటౌట్) లు కొద్దిసేపు పోరాడటంతో భారత్ 46.3 ఓవర్లలో 208 పరుగులకు ఆలౌటైంది.

పాక్ బౌలర్లలో అలీ రజా (3/37), రిజ్వానుల్లా (3/24), నిఖాబ్ షఫీక్ (3/42) లు తలో మూడు వికెట్లు పడగొట్టారు. అర్జున్ రాజ్‌పుత్ సెంచరీ చేసినా, జట్టును గెలిపించలేకపోవడంతో నిరాశకు గురయ్యాడు. భారత జట్టు ప్రస్తుతం రెండు మ్యాచ్‌ల్లో ఒక విజయం, ఒక ఓటమితో 2 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది.

ఈ సీన్స్ లో మాత్రం 'రామాయణ' కంటే 'ఆదిపురుష్' విజువల్స్ చాలా బెటర్!



బాలీవుడ్ సినిమా నుంచి రామాయణం ఆధారంగా ఈ కొన్నేళ్లలోనే రెండు సినిమాలు వచ్చిన సంగతి తెలిసిందే. రెబల్ స్టార్ ప్రభాస్ తో ఓంరౌత్ చేసిన 'ఆదిపురుష్' అలాగే రణబీర్ కపూర్ తో దర్శకుడు నితీష్ తివారి చేసిన 'రామాయణ'. అయితే ఈ సినిమాలు రెండూ విజువల్ ప్రాధాన్యతతో కూడుకున్నవే. అయితే ఆదిపురుష్ కి దక్కని ప్రశంసలు విజువల్స్ పరంగా రామాయణ కి దక్కాయి.అయితే ఆదిపురుష్ విషయం మాత్రం రామాయణ తరహాలో మాత్రం డెఫినెట్ గా కాదు. ఆ సినిమాకి టీజర్ నుంచే భారీ నెగిటివ్ వచ్చింది. కానీ ఫస్ట్ ట్రైలర్ తో మళ్ళీ ప్రామిసింగ్ విజువల్స్ చూపించి ఓంరౌత్ మొత్తం గేమ్ మార్చాడు. అయితే ఇన్ని ట్రోల్స్ ఉన్నప్పటికీ ఆదిపురుష్ చేసిన ఒక మ్యాజిక్ మాత్రం రామాయణ చేయలేకపోయింది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.రామాయణంలో కొన్ని విజువల్స్ ఎక్స్ట్రార్డినరీగా ఉంటే ఆదిపురుష్ లో కూడా చాలానే ఉన్నాయి. ఫస్టాఫ్ కథనంలో కానీ కొన్ని కీలక పాత్రలను భారీ కాయంతో చూపించే విషయంలో కానీ ఆదిపురుష్ లో గ్రాఫిక్స్ వర్క్ నెక్స్ట్ లెవెల్లో ఉంటుంది. కానీ ఇక్కడే రామాయణ వెనుకబడింది. రామాయణ సినిమాలో అసురులపై చూపించిన గ్రాఫిక్స్ అన్నీ చాలా పేలవంగా ఉంటాయి.భారీ ఆకారంతో చూపించిన కుంభ కర్ణుడు, ఇతర రాక్షసులని పెద్ద తెరపై చూపించినపుడు అవి క్లియర్ గా ఏదో యానిమేషన్ బొమ్మల్లా కనిపించాయి. కానీ ఆదిపురుష్ లో ఈ వర్క్ సూపర్బ్ గా హ్యాండిల్ చేశారు. అంజయేయుడు, కుంభ కర్ణుడు లపై విజువల్స్ కానీ సైఫ్ గబ్బిలం సీన్స్, చివరలో ప్రభాస్, హనుమాన్ వీపు మీద కనిపించే సన్నివేశాలు గని చాలా సహజంగా కనిపిస్తాయి. కానీ ఈ తరహా విజువల్స్ మాత్రం రామాయణంలో చాలా పేలవంగా కనిపించాయి. ఇలా ఈ సన్నివేశాల్లో మాత్రం రామాయణ కంటే ఆదిపురుష్ చాలా బెటర్ అని చెప్పొచ్చు.

CINEMA


రామ్ పోతినేనిపై ప్రశంసలు..

నెక్స్ట్ అప్డేట్ డేట్ లాక్ చేసిన తమిళ దర్శకుడు!



సూపర్ స్టార్ రజినీకాంత్ లేటెస్ట్ గా కొట్టిన బ్లాక్ బస్టర్ జైలర్ 2 తర్వాత చేస్తున్న సినిమానే 'ధర్మన్'. యువ దర్శకుడు అశ్వత్ మారిముత్తు తెరకెక్కిస్తున్న ఈ క్రేజీ యాక్షన్ రైడ్ నుంచి నేడు దీపావళి కానుకగా మేకర్స్ హీరో రజిని, విలన్ రామ్ పోతినేని లపై క్రేజీ అప్డేట్స్ అందించారు. దీనితో అటు కోలీవుడ్ ఇటు టాలీవుడ్ ఫ్యాన్స్ కి మంచి కిక్ ఇచ్చారు.అయితే రామ్ పోతినేనిపై అశ్వత్ తన వర్కింగ్ ఎక్స్ పీరియన్స్ ని చెప్పడం ఆసక్తిగా మారింది. నేను వర్క్ చేసిన తెలివైన నటుల్లో హైనెస్ట్ నటుల్లో రామ్ పోతినేని ఒకరు,అతను చేస్తుంది ఒక కష్టమైన రోల్ అని కూడా రివీల్ చేయడం మరింత ఆసక్తిని పెంచింది. ఇక దర్శకుడు అశ్వత్ లేటెస్ట్ గా మరో పోస్ట్ చేసాడు.తలైవర్ ట్రీట్ అందరికీ నచ్చింది అనుకుంటున్నాను అని ఇక నెక్స్ట్ అప్డేట్ ని నవంబర్ 12న విడుదల చేస్తున్నట్టుగా ఖరారు చేసాడు. మరి అప్పుడు ఏం రివీల్ చేస్తారా అని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతానికి ఈ సినిమాపై అంచనాలు బాగానే ఉన్నాయి. రానున్న అప్డేట్స్ ఎలా ఉంటాయో చూడాలి.

చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉన్న రామాయణ !



బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ రాముడిగా, హీరోయిన్ సాయి పల్లవి సీతగా బాలీవుడ్ దర్శకుడు నితేష్ తివారీ దర్శకత్వంలో వచ్చిన సినిమా 'రామాయణ'. ఈ సినిమా ఈ రోజు చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉంది. సుమారు రూ. 2,000 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ పౌరాణిక ఇతిహాసం, తన ఓపెనింగ్ వీకెండ్‌లో రూ. 500 కోట్లు వసూలు చేసినట్లు సమాచారం. ఐతే, దీపావళి పండుగ ముగిసింది. కాబట్టి, నార్త్ ఇండియాలోని ప్రజలు ఈ చిత్రాన్ని చూడటానికి పెద్ద సంఖ్యలో థియేటర్స్ కి తరలివస్తారని అంచనా ఉంది. కాబట్టి, ఈ రోజు నుంచి వసూళ్లలో భారీ పెరుగుదల కనిపించనుంది. అటు ఉత్తర అమెరికాలో, ఈ చిత్రం ఇప్పటికే అత్యధిక సింగిల్-డే కలెక్షన్లలో 'బాహుబలి 2' రికార్డును కూడా ఈ సినిమా బద్దలు కొట్టింది. మొత్తానికి ఉత్తర అమెరికాలో ఈ సినిమాకి భారీ వసూళ్లు వస్తున్నాయి. కాగా ఈ చిత్రానికి నితేష్ తివారీ దర్శకత్వం వహించగా, నమిత్ మల్హోత్రా నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. ఇక ఈ సినిమాలో సన్నీ డియోల్ హనుమంతుడిగా, రవి దూబే లక్ష్మణుడిగానటించారు. కాజల్ అగర్వాల్ కూడా కీలక పాత్రలో నటించింది.

శర్వానంద్ 'భోగి' మళ్లీ వాయిదా పడనుందా..

ఇంకా క్లారిటీ ఇవ్వని మేకర్స్!




టాలీవుడ్ హీరో శర్వానంద్ నటిస్తున్న తాజా చిత్రం 'భోగి' మరోసారి వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో, రా అండ్ రస్టిక్ లుక్‌లో శర్వానంద్‌ను సరికొత్తగా చూపిస్తూ దర్శకుడు సంపత్ నంది ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొన్నప్పటికీ, ప్రమోషన్ల విషయంలో మాత్రం చిత్రబృందం నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదు. ఇటీవల సినిమా ట్రైలర్ విడుదలతో పాటు ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా వాయిదా పడటంతో విడుదల తేదీపై అనుమానాలు మొదలయ్యాయి. మరోవైపు సినిమా విడుదలకు కేవలం నాలుగు రోజులే సమయం ఉండటంతో ఈ మూవీ అనుకున్న తేదీకే థియేటర్లలోకి వస్తుందా? లేక మరోసారి వాయిదా పడుతుందా? అన్న చర్చ టాలీవుడ్‌లో జోరుగా సాగుతోంది.శర్వానంద్‌కు టాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉంది. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేకమైన ప్రేక్షకులను సంపాదించుకున్నాడు. ఈ క్రమంలోనే 'భోగి' సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యాడు. తెలంగాణ నేపథ్యంలోని ఓ గ్రామీణ కథను యాక్షన్ అంశాలతో మేళవించి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇందులో శర్వానంద్ పాత్ర చాలా రా అండ్ రస్టిక్‌గా ఉండబోతుందని ప్రచారం జరుగుతోంది. అయితే సినిమా విడుదలకు సంబంధించిన ప్రమోషన్లు మాత్రం అనుకున్న విధంగా సాగడం లేదు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా పడ్డాయి. దీంతో సినిమా విడుదలపై సందేహాలు వ్యక్తమ య్యాయి. సాధారణంగా పెద్ద సినిమా విడుదలకు ముందు ట్రైలర్, ప్రీ రిలీజ్ ఈవెంట్ ద్వారా భారీగా ప్రచారం నిర్వహిస్తుంటారు. కానీ 'భోగి' విషయంలో ఈ కార్యక్రమాలు వాయిదా పడటంతో అభిమానులు కూడా అయోమయంలో ఉన్నారు. ప్రస్తుతం అందరి దృష్టి చిత్రబృందం నుంచి వచ్చే అధికారిక ప్రకటనపైనే ఉంది. సినిమా విడుదలకు మరో నాలుగు రోజుల సమయం మాత్రమే ఉండటంతో ప్రమోషన్లు వేగవంతం కావాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు మేకర్స్ నుంచి విడుదల తేదీపై స్పష్టమైన అప్‌డేట్ రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. దీంతో సినిమా మరోసారి వాయిదా పడుతుందనే ప్రచారం ఊపందుకుంది. అయితే ఇప్పటివరకు చిత్రబృందం వాయిదాపై అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. కాబట్టి సినిమా విడుదల వాయిదా పడుతుందని ఇప్పుడే ఖరారు చేయలేం. మేకర్స్ నుంచి వచ్చే ప్రకటనతోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఈసారి క్రేజీ కాన్సెప్ట్‌తో వస్తున్న రోషన్ కనకాల?



టాలీవుడ్ టాప్ యాంకర్ అలాగే ప్రముఖ నటుడు రాజీవ్ కనకాల, సుమ కనకాల వారసుడు రోషన్ కనకాల టాలీవుడ్‌లో డీసెంట్ డెబ్యూ అందు కున్నాడు. బబుల్ గేమ్ అలాగే మోగ్లీ అంటూ దేనికది సెపరే ట్ సబ్జెక్టులు ఎంచుకున్నాడు. ఇక నెక్స్ట్ ప్రాజెక్ట్ గా మాత్రం మరింత పక్కా ప్లాన్ తో వస్తున్నాడని చెప్పొచ్చు.ఒక్క క్షణం, ఎక్కడికి పోతావు చిన్నవాడా డిస్కోరాజా లాంటి డిఫరెంట్ డిఫరెంట్ సినిమాలు తెరకెక్కించే స్పెషల్ దర్శకుడు వి ఐ ఆనంద్ అందించిన కథతో తాను రాబోతున్నాడు. దర్శకుడు విజయ్ కే కామి శెట్టి తెరకెక్కించను న్నాడు. ఇక దీనిపై విడుదల చేసిన ప్రీ లుక్ పోస్టర్ కూడా ఆసక్తి రేకెత్తిం చింది.దీనితో ఓ కొత్త జానర్ లో రోషన్ ఈసారి రాబోతు న్నాడు అనిపిస్తుంది. ఇక ఈ చిత్రానికి బాలాజీ గుట్ట, కౌశిక్ రెడ్డి లు సంయుక్తంగా నిర్మాణం వహించను న్నారు. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని డీటెయిల్స్ బయటకి రావాల్సి ఉంది.

'కాకా' ఆల్బమ్ పై ఇంట్రెస్టింగ్ బజ్!



మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ నే 'కాకా'. తన బ్లాక్ బస్టర్ దర్శకుడు కొల్లి బాబీతో చేస్తున్న రెండో సినిమా ఇది కాగా దీనిపై మెగా ఫ్యాన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి నేడు దీపావళి కానుకగా వదిలిన పోస్టర్ మంచి ఉత్సాహాన్ని కూడా అందించింది. దీనితోనే సినిమా విడుదల కూడా జనవరిలోనే అని మరోమారు మేకర్స్ కన్ఫర్మ్ చేయడంతో అందుకు ఫ్యాన్స్ ప్రిపేర్డ్ గా ఉన్నారు.అయితే ఈ సినిమా నుంచి ఇంకా ఫస్ట్ సాంగ్ లాంటిది రాలేదు. డిసెంబర్ లో అని కన్ఫర్మ్ చేశారు. నిజానికి జనవరి సినిమాల పాటలు వగైరా అప్డేట్ నవంబర్ అంతకు ముందు నుంచే స్టార్ట్ అవుతాయి. కానీ కాకా మొదటి పాటే డిసెంబర్ లో అంటే చాలామంది జనవరి విడుదల లేదేమో అనుకున్నారు. అయితే దీనికి కారణం కాకా ఆల్బమ్ లో పాటలు తక్కువ కావచ్చు.చిరు గత సినిమాల్లా ఇందులో హీరోయిన్ ట్రాక్ వంటివి లేకుండా ప్లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. పూర్తిగా మెగాస్టార్ కమర్షియల్ కోణంలో కొత్త సినిమా ఇది. సో లిమిటెడ్ గానే సినిమాలో పాటలు ఉండొచ్చు. అలాగే కథనంలో ట్రాక్స్ ఉండి ఉండొచ్చు. అందుకే థమన్ నుంచి మ్యూజికల్ అప్డేట్స్ లేట్ అయినా కూడా కాకా అనుకున్న సమయానికే వచ్చేస్తుంది

జపాన్‌లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న దీపావళి వేడుకలు



విదేశీ గడ్డపై సంప్రదాయ హోమం!

తెలుగు సినీ పరిశ్రమలో ప్రత్యేక క్రేజ్ సంపాదించుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న దంపతులు ఈ ఏడాది దీపావళి పండుగను ఎంతో ప్రత్యేకంగా జరుపుకున్నారు. షూటింగ్‌లు, సినిమా పనుల నుంచి కొంత విరామం తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి జపాన్ పర్యటనకు వెళ్లిన ఈ జంట.. అక్కడే దీపావళి వేడుకలను నిర్వహించారు. విదేశీ గడ్డపై ఉన్నప్పటికీ భారతీయ సంప్రదాయాలను మరిచిపోకుండా, హిందూ ఆచారాల ప్రకారం పూజలు, హోమం నిర్వహించడం విశేషం. ఇందుకు సంబంధించిన ఫొటోలను విజయ్ దేవరకొండ సోషల్ మీడియాలో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి.దీపావళి సందర్భంగా దేవరకొండ కుటుంబం జపాన్‌లో ప్రత్యేక హోమం నిర్వహించింది. ఈ పూజా కార్యక్రమంలో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నతో పాటు విజయ్ సోదరుడు ఆనంద్ దేవరకొండ, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తుల్లో కుటుంబమంతా కలిసి పూజలు నిర్వహించిన ఫొటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. సాధారణంగా విదేశీ పర్యటనల్లో ఆధునిక పద్ధతుల్లో పండుగలు జరుపుకోవడం చూస్తుంటాం. కానీ విజయ్, రష్మిక మాత్రం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్య తనిస్తూ జపాన్‌లోనూ హోమం నిర్వహించడం ద్వారా ప్రత్యేకంగా నిలిచారు. కుటుంబ సభ్యులందరూ కలిసి ఆనందంగా గడిపిన ఈ క్షణాలు అభిమానులకు కను ందు చేస్తున్నాయి.ఈ వేడుకలకు సంబంధించిన ఫొటోలను విజయ్ దేవరకొండ సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. తమ కుటుంబం తరపున అభిమానులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆప్యాయమైన సందేశాన్ని జోడించారు. అభిమానులపై తమ ప్రేమాభిమానాలు ఎప్పటికీ ఉంటాయని పేర్కొన్నారు. విదేశాల్లో ఉన్నప్పటికీ భారతీయ సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగ జరుపుకున్న విజయ్, రష్మికల తీరుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ముఖ్యంగా కుటుంబమంతా కలిసి సంప్రదాయబద్ధంగా హోమం నిర్వహించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన 'రణబాలి' చిత్రం ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. రాహుల్ సాంకృత్యాయన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 1878 నాటి రాయలసీమ నేపథ్యంతో రూపొందింది. ఈ సినిమాలో విజయ్ రణబాలి పాత్రలో కనిపించగా, రష్మికతో ఆయన కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంది.